జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 5 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :233 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

## 'కాలుష్యం కలుపుతున్నారు.. పన్నులు ఎగ్గొడుతున్నారు'



- ఆంధ్రా పేపర్ మిల్స్‌పై పవన్ తీవ్ర ఆగ్రహం
- రాజమండ్రి వద్ద గోదావరి కాలుష్యంలో సగం ఆంధ్రా పేపర్ మిల్స్‌దే
- ఆంధ్రా పేపర్ మిల్స్ పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది
- ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యం వైఖరిపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం

**అమరావతి**

రాజమహేంద్రవరం ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు ఎగవేయటంతో పాటు గోదావరిలో యథేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నారని మండిపడ్డారు. 2016 తర్వాత కాతేరు గ్రామ పంచాయతీకిగానీ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌కు గానీ ఒక్క రూపాయి పన్ను కూడా చెల్లించలేదని పవన్ తెలిపారు. రూ. 21.34 కోట్ల వరకు స్థానిక సంస్థలకు పన్నులు బకాయి ఉందని, నోటీసులు ఇచ్చిన ప్రతిసారీ కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తున్నారని అసహనం - మిగతా3లో



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

# ఏపీలో లోకల్ బీపీ

- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీలు
- ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా నోటిఫికేషన్ గానీ, షెడ్యూల్ గానీ రాకపోయినా.. రాజకీయ వేడి మాత్రం అప్పుడే రాజుకుంది.
- అక్టోబర్‌లోగా ఎన్నికలు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉండగా..
- ఎస్ఐఆర్, బీసీ రిజర్వేషన్లు, వార్డుల పునర్విభజన వంటి అంశాలపై వైసీపీ న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది.




**అమరావతి**

నోటిఫికేషన్, షెడ్యూల్ ప్రస్తావనే లేదు. ఇంకా ప్రిలిమినరీ స్టేజ్‌లోనే ఉంది ఏపీలో స్థానిక ఎన్నికల అంశం. కాకపోతే, ఒక్కటొక్కటిగా అడ్డంకులైతే తొలగిపోతున్నాయి. అంతలోనే, ఎన్నికలు కావాలా వద్దా అనే బేసిక్ పాయింట్ మీదే లోకల్ పాలిటిక్స్ వేడెక్కిపోతున్నాయి. ఆరునూరైనా అక్టోబర్‌లోగా ఎన్నికలు జరిపించాలి.. లేకుంటే ఢిల్లీ నుంచి వచ్చే వేలకోట్ల ఫండ్స్ నిలిచిపోతాయ్.. అని గల్లీ వార్‌కి సై అంటోంది కూటమి ప్రభుత్వం. సాంకేతిక అడ్డంకుల్ని క్రియేట్ చేసి ఎన్నికల్ని అడ్డుకునే కుట్ర జరుగుతోందని వైసీపీ వైపు వేలెత్తి చూపుతూ, ఆవిధంగా అపోజిషన్‌పై నైతిక దాడి - మిగతా3లో

## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

# పల్లె చెరువులకు కొత్త కళ

- డిప్యూటీ సీఎం పవన్ చొరవ..
- రాష్ట్రంలో రూ. 50 కోట్లతో 105 చెరువుల ఆధునీకరణ
- ఆధునిక హంగులతో ఆహ్లాదకర కేంద్రాలుగా చెరువులు
- వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ ఎయిర్ జిమ్‌లు, చిల్డ్రన్ పార్కులతో కొత్త రూపు



**అమరావతి**

సాగు నీటి వనరుల సంరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివద్ధి నుంచి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వరకు సమగ్ర అభివద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివద్ధిపై లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యుల చొరవకు 'ప్రధాన మంత్రి కషి సించాయీ యోజన' పథకం తోడవడంతో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి చెరువులు, సరస్సుల పునరుజ్జీవనానికి కొత్త ఊపు వచ్చింది. పవన్ - మిగతా3లో



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

# రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలలో వైఎస్ఆర్‌సీపీ జెండా ఎగరాలి





**కార్యకర్తలే పార్టీకి బలం**

**కార్యకర్తల సంక్షేమంకోసం ఎల్లవేళలా తోడుగా ఉంటా**

**పీలేరులో జరిగిన అన్నమయ్య జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి**

**పీలేరు సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నాయకులు, కార్యకర్తల సమిష్టి సహకారంతో పార్టీకి సంబంధించిన అన్ని కమిటీలను పూర్తి చేసుకున్నామని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారంనాడు పీలేరులో నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఐడీ కార్డు కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదని, రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకు పార్టీపై ఉన్న హక్కుకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. త్వరలోనే గ్రామ, మండల స్థాయిల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఐడీ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లిలాంటిదని, కష్టకాలంలో కార్యకర్తలు, నాయకులు ఒకరికొకరు తోడుగా నిలుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే అన్ని ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రతి స్థానంలో వైఎస్ఆర్‌సీపీ జెండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. పేదలకు కొత్త ఇళ్లను మంజూరు చేయలేదని, నిరుద్యోగ భృతి అమలు చేయలేదని ఆరోపించారు. 50 ఏళ్లకే పెన్షన్, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1,500 తదితర హామీలను చంద్రబాబు ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. మొదటి ఏడాది రైతు భరోసాను కూడా ఎగరగొట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గ్రామంలో, ప్రతి కుటుంబంలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కనిపిస్తున్న ఎక్కువ ప్రాజెక్టులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలోనే పునాది పడిందని, వాటిలో అనేక ప్రాజెక్టులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లిందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి కష్టాల్లో తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తల కోసం అవసరమైతే ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసి, రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ లు చింతల రామచంద్రా రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర జిల్లా వ్యాప్తంగా నాయకులు, రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ నాయకులతో పాటు రాయచోటి నియోజక వర్గానికి చెందిన మండల వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి, స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్శి గొర్ల ఉపేంద్రా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జెడ్ పి టిసి మాసన వెంకట రమణ, మండల కన్వీనర్లు నవాజ్ (రాయచోటి), ఉదయ్ కుమార్ రెడ్డి (సంబేపల్లె) గోవర్ధన్ రెడ్డి (చిన్నమండెం), మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి (లక్కిరెడ్డిపల్లె), పోలు సుబ్బారెడ్డి ( రాయచోటి), జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, గడికోట జనార్దన రెడ్డి (రామాపురం), యదుభూషన్ రెడ్డి (గాలివీడు) మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, ఎస్ టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గుండా సురేంద్ర, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు చుక్కా అంజనప్ప, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, మాజీ ఎంపిపి, మాజీ జెడ్ పి టిసి, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం

నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరద ఊళ్లకు ఊళ్లను ఊడ్చేసింది. ఈ పెను విపత్తులో భారతీయులు కూడా మరణించారు. ఈ క్రమంలో తమ ఆత్మీయుల జాడ తెలియక దేశంలోని అనేక కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. బురద, శిథిలాల నుంచి వెలికితీస్తున్న మృతదేహాలను గుర్తించడం నేపాల్ అధికారులకు పెద్ద సవాల్‌గా మారిన తరుణంలో కేంద్రం? కీలక నిర్ణయం తీసుకుంది. గల్లంతు అయిన వారి ఆచూకీ కోసం, దొరికిన మృతదేహాల గుర్తింపు కోసం సాయం చేయాలని కేంద్ర విదేశాంగ శాఖ నిర్ణయించింది. వరదల్లో చనిపోయిన వారి మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు కీలకంగా మారాయి.
దేశంలోని కేంద్ర, రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ద్వారా డీఎన్ఏ ప్రొఫైలింగ్ సేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ఎంఈఏ పేర్కొంది. నేపాల్‌లో గల్లంతైన వారి బంధువులు అంటే తండ్రి, తల్లి, కుమారుడు, కుమార్తె లేదా తోబుట్టువులు ప్రస్తుతం భారత్?లో నివసిస్తుంటే, వారు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపింది. సమీప బంధువుల నుంచి డీఎన్?ఏ నమూనాలను సేకరించి, వాటి ఆధారంగా డీఎన్ఏ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని వెల్లడించింది. అలా నేపాల్లో గుర్తుతెలియని మృతదేహాలను డీఎన్ఏతో పోల్చడం ద్వారా వారి గుర్తింపు నిర్ధారించే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

**ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు**

ఈ డీఎన్ఏ ప్రొఫైలింగ్ కోసం దేశంలోని వివిధ ఫోరెన్సిక్ సంస్థల సేవలను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (సీఎఫ్?ఎస్?ఎల్?), స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (ఎస్?ఎఫ్?ఎస్?ఎల్?), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్?ఎఫ్?ఎస్?యూ) ప్రయోగశాలల్లో ఈ సేవలు పొందవచ్చని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అలాగే డీఎన్ఏ ప్రొఫైలింగ్ సామర్థ్యం కలిగిన ఎన్?ఏబీఎల్? గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లోనూ ఈ పరీక్షలు నిర్వహించవచ్చని తెలిపింది. వరదల్లో గల్లంతైన తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడనుంది.



**ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్ఏ ప్రొఫైలింగ్**

నేపాల్ పోలీసుల సూచనల మేరకు, అక్కడ అమలులో ఉన్న నిబంధనలకు అనుగుణంగా 'ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్ఏ ప్రొఫైలింగ్' విధానాన్ని ఇక్కడ అనుసరిస్తున్నారు. దీని ద్వారా తీసిన ప్రొఫైల్స్ అత్యంత కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సులువు చేయడానికి, ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేయడానికి నేపాల్ ప్రభుత్వం ప్రత్యేకంగా o977 9841 6160 95 హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో ఉంచింది.
భారత్‌లోని ల్యాబ్‌లలో రూపొందించిన డీఎన్ఏ ప్రొఫైల్స్‌ను, నేపాల్ అధికారులు కోరిన విధంగా ఎఖుఎశీంఅంఏఅవజూఖుశ్రీజూశీశ్రీఅఎవ.స్త్రశీజ.అజూ ఈమెయిల్ ఐడీకి పంపాల్సి ఉంటుంది. అక్కడ లభ్యమైన మృతదేహాల డీఎన్ఏ నమూనాలతో వీటిని సరిపోల్చి చూస్తారు. అలాగే, నేపాల్?లోని భారత రాయబార కార్యాలయం ఈ మొత్తం ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుంది. డీఎన్ఏ ప్రొఫైల్ కాపీని ఈమెయిల్‌కు కూడా పంపాలని ఎంఈఏ స్పష్టం చేసింది.

**1,259కు చేరిన మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా నేపాల్‌లో గత వారం సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రభావిత ప్రాంతాల నుంచి సహాయక బృందాలు మరిన్ని మృతదేహాలను వెలికితీస్తుండటంతో, మృతుల సంఖ్య కనీసం 1,259కు చేరినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. అత్యవసర సహాయక బృందాలు ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రజలను రక్షించినట్లు సమాచారం. అయినప్పటికీ గాలింపు, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. సుమారు 5 వేల మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు.

# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

శ్రీనగర్ విమానాశ్రయంలో ఒక ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఆరో నంబరు బే పై విమానాన్ని పార్కింగ్ చేస్తుండగా అది ప్రమాదవశాత్తూ ఒక సాంకేతిక స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ విమానంలోని ప్రయాణికులకు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. అయితే విమానం ముందు భాగం దెబ్బతిన్నట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ూూ×) తెలిపింది. ఆ విమానం ఈ ఉదయం ముంబయి నుంచి శ్రీనగర్‌కు ప్రయాణించినట్లు పేర్కొంది. ఈ ఘటన తర్వాత విమానం మాన్యువల్ మెట్లపై నుంచి ప్రయాణికులను విమానాశ్రయ సిబ్బంది సురక్షితంగా కిందకు దించారు. అనంతరం విమానాశ్రయంలో విమాన రాకపోకలను అనుమతించారు. ఈ ఘటనపై ఇంకా విచారణ జరుగుతోందని, ప్రమాద కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఏఏఐ వెల్లడించింది. "2026 సెప్టెంబర్ 4న నవీ ముంబయి నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఇండిగో విమానం 6జు 225 శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత పార్కింగ్ సమయంలో ఒక స్తంభాన్ని ఢీకొట్టింది. ఇందులో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా విమానం నుంచి దిగిపోయారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాం. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టాం. అవసరమైన మరమ్మతుల కోసం విమానాన్ని నిలిపివేశాం. అవసరమైన అనుమతులు పొందిన తర్వాత కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తాం." అని ప్రతినిధి తెలిపారు. షెడ్యూల్ ప్రకారమే విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రయాణీకులం దరికీ సురక్షితమైన, భద్రమైన, సమర్థమంతమైన కార్యకలాపాలను అందించడానికి శ్రీనగర్ విమానాశ్రయం కట్టుబడి ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అంతకుముందు మంగళవారం గాల్లో ఉన్న సమయంలో ఇండిగో విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. ఫలితంగా గోవా నుంచి దిల్లీ బయలుదేరిన విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 220 మంది ప్రయాణికులు ఉన్నారు. ఉదయం 9:16 గంటలకు ఇండిగో విమానం గోవా నుంచి దిల్లీ వెళు_న్న సమయంలో ఓ ఇంజిన్‌లో సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ూుజ)కు సమాచారం ఇచ్చారు. దీంతో గోవా ఎయిర్‌పోర్టులో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానాన్ని వెనక్కి మళ్లించిన పైలట్లు విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం మరో విమానంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు. ఇదిలా ఉండగా, ఆగస్టు 31న సౌదీ అరేబియాలోని దమామ్ నుంచి దిల్లీకి వస్తున్న ఎయిర్?ఇండియా విమానం అహ్మదాబాద్‌లో అత్యవసరంగా దిగింది. విమానంలో బాంబు ఉందంటూ రాసి ఉన్న ఓ టిష్యూ పేపర్‌ను విమాన సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఆ సమయంలో విమానంలో 32 మంది ఉన్నారు. భద్రతా సంస్థలు విమానాన్ని తనిఖీ చేశాయని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. తాజాగా దీనిపై ఎయిర్‌ఇండియా ఎక్స్?ప్రెస్? గురువారం ప్రకటన విడుదల చేసింది. విమానానికి సంబంధించిన భద్రతాపరమైన సంఘటనపై చట్ట అమలు సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని తెలిపింది. ఈ దర్యాప్తులో సంబంధిత సంస్థలకు తాము పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పింది. ప్రయాణికులు, సిబ్బంది, కార్యకలాపాల భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉన్న ఎలాంటి ప్రవర్తననైనా ఖండిస్తున్నామని పేర్కొంది. "మేము చేసిన ఫిర్యాదు మేరకు 2026 ఆగస్టు 31న దమ్మామ్ నుంచి దిల్లీకి వెళ్తున్న మా విమానానికి సంబంధించిన భద్రతా పరమైన ఘటనపై భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు.......



**చాగలమర్రి, సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలో శ్రావణ శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు. మహిళలందరూ అమ్మవారి యందు శ్రీ కృష్ణుని అలంకరించి విశేష పూజలు జరిపించారు. ఉభయదారులుగా కూరపాటి లక్ష్మీనారాయణ ధర్మపత్ని సునీతా లక్ష్మీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ, ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కార్యక్రమం........



**సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శ్రీ శివరామానంద ఆశ్రమంలో శ్రీ కృష్ణుని జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురవీధులగుండ జైభవాని కోలాట బృందం ఆధ్వర్యములో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళల ఆధ్వర్యములో భజన కార్యక్రమం ఉట్టి కొట్టే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య సంఘం ఆశ్రమ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**గోదావరిఖని :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. సెప్టెంబర్ 4న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వంట?వార్పు, మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ మహిళలకు ప్రతి నెలా ?2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మీ పథకం కింద ?2,500, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, యువతులకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అలాగే మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ?కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ ? పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించి, తల్లిదండ్రులపై వివాహ భారం తగ్గించేందుకు తోడ్పడింది. ఆసరా పింఛన్లు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు నెలవారీ ఆర్థిక భరోసా కల్పించింది. కేసీఆర్ కిట్ గర్భిణులు, ప్రసవించిన తల్లులు, నవజాత శిశువుల కోసం నగదు ప్రోత్సాహంతో పాటు అవసరమైన వస్తువులు అందించే కార్యక్రమంగా అమలైంది. అమ్మ ఒడి గర్భిణులకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేసింది. వీణ/మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు మహిళలు సంఘాలుగా ఏర్పడి పొదుపు, రుణాలు, చిన్నతరహా ఉపాధి కార్యకలాపాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించింది. షీ టీమ్స్ మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వేధింపులపై చర్యలకు ప్రాధాన్యం ఇచ్చారు. గురుకులాలు, విద్యా సదుపాయాలు బాలికలు, పేద విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు గురుకుల విద్యా వ్యవస్థను విస్తరించారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారుగా కాకుండా, కుటుంబానికి ఆర్థిక బలంగా, సమాజంలో గౌరవంగా నిలబెట్టే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని హరీష్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మూల విజయ రెడ్డి, తస్నీమ్ భాను, అనుముల కళావతి, పర్ష స్వాతి, బోడకుంట వెంకటలక్ష్మి, శాంతిలక్ష్మి, కృష్ణవేణి, రంగు దుర్గాప్రసాద్, కంకల దేవేందర్, బక్కి కిషన్, యువరాజ్ నేత, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో విషాదం

**విజయవాడ :** ఇంద్రకీలాద్రిపై విషాదం చోటుచేసుకుంది. కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక మహిళా భక్తురాలు తీవ్ర అస్వస్థతకు గురై మార్గంమధ్యలో మృతి చెందారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం తాడిగడప గ్రామానికి చెందిన కె. పద్మ అనే 61 ఏళ్ల వృద్ధురాలు తన భర్త నాంచారయ్యతో కలిసి దుర్గమ్మ దర్శనం కోసం కొండపైకి వచ్చారు. ఆలయంలో దర్శనం పూర్తయిన అనంతరం, అన్నప్రసాదం స్వీకరించడం కోసం మహామండపం రెండో అంతస్తుకు వెళ్లేందుకు వారు లిఫ్టు వద్దకు చేరుకున్నారు. తమను రెండో అంతస్తులో దింపాలని కోరినప్పటికీ, లిఫ్టు సిబ్బంది వారిని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే దింపి.. మెట్ల మార్గంలో పైకి వెళ్లాలని సూచించారు. దీంతో మెట్లు ఎక్కుతున్న క్రమంలో పద్మ తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన ఆలయ సిబ్బంది వెంటనే ఆమెను గ్రౌండ్ ఫ్లోర్‌కు తీసుకువచ్చి, దేవస్థానం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించే యత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే ఆమె మృతిచెందడంతో దుర్గమ్మ సన్నిధిలో విషాదం నెలకొంది. ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు శుక్రవారం ఉదయం భారీగా తరలివచ్చారు. శ్రావణ మాసంలో చివరి శుక్రవారం కావడంతో దుర్గమ్మను దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి క్యూలైన్లలో బారులు తీరారు. ప్రత్యేక పూజలు, దర్శనాల కోసం వచ్చిన భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దుర్గగుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం నిరంతరాయంగా మంచి నీళ్లు, ఇతర ప్రాథమిక సదుపాయాలను భక్తులకు కల్పించారు.

# విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

తెలుగురాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని ప్రాజెక్టుల నుంచి దిగువకు విడుదల చేయొద్దని పేర్కొంది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలంది. రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందువల్ల పొదుపుగా వాడుకోవాలని సూచన చేసింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టం నిర్దేశిస్తోందని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.




**కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన ఏపీ :**

శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తిపై కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. విద్యుదుత్పత్తికి వాడటం వల్ల నిల్వలు వేగంగా తగ్గుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేఆర్ఎంబీ స్పందించి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శికి కృష్ణా బోర్డు లేఖ రాసింది. విభజన చట్టంలోని నిబంధనలు ప్రస్తావించింది. విద్యుత్ అవసరాలతో పోలిస్తే సాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. సాగునీటి అవసరాల కంటే తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. విభజన చట్టం నిబంధనలను గౌరవించి, అమలుచేయాలంది. ముఖ్యంగా తాగునీటి అవసరాలు కాపాడాలని తెలంగాణను కోరింది. తాగునీటి అవసరాలు రక్షించాలని ఇప్పటికే పలుసార్లు చెప్పామని లేఖలో పేర్కొంది.

**మరోసారి భిన్నాభిప్రాయాలు :**

కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**వాడీవేడిగా కేఆర్ఎంబీ సమావేశం :**

రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన :**

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు. 66:34 నిష్పత్తిని గత మూడేళ్లుగా తెలంగాణ అంగీకరించడం లేదు. పోతిరెడ్డిపాడు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తోంది, ప్రస్తుతం వెలిగొండ నుంచి కూడా నీటిని తీసుకుంటోంది. ఈ అంశాలన్నింటినీ సెప్టెంబర్ నాలుగో వారంలో జరిగే కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో సమగ్రంగా చర్చిస్తాం – రమేశ్ బాబు, తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్


**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు :**

త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.

తెలంగాణ 200 టీఎంసీల నీటిని కోరింది, ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు. తెలంగాణకు అవసరం లేకున్నా శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్న నీరు మా రాష్ట్ర వాటా నుంచే తీసుకుంటున్నాం, ఎవరి వాటాను అడగడం లేదు – నరసింహమూర్తి, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్

# శ్రీవారి భక్తులను మోసగిస్తున్న 249 వెబ్ సైట్లు

**తిరుమల :** కిలీ వెబ్‌సైట్ల గురించి తిరుమల శ్రీవారి భక్తులను టీటీడీ మరోసారి అప్రమత్తం చేసింది. గదుల కేటాయింపు పేరుతో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ.. పోస్టర్లు, తప్పుడు హామీలతో భక్తులను మోసం చేస్తున్న 249 నకిలీ వెబ్‌సైట్‌లను ఈ సంవత్సరం ఇప్పటివరకు గుర్తించినట్లు టీటీడీ తెలిపింది. ఆ ఫేక్ వెబ్‌సైట్లను తొలగించామని.. రెండు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపింది. ఆన్‌లైన్‌లో టీటీడీ పేరుతో కనిపించే నకిలీ వెబ్‌సైట్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులను హెచ్చరించింది. శ్రీవారి దర్శనం, వసతి, సేవలు, టోకెన్ల విషయాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని.. తిరుమలకు సంబంధించిన అన్ని సేవలు, నిబంధనలు, మార్గదర్శకాలపై అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.దర్శనం, గదుల కేటాయింపు అంటూ మోసాలకు పాల్పడుతున్న దళారులపై ఈ ఏడాది ఇప్పటివరకు 30 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు టీటీడీ వెల్లడించింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన 43 మంది టీటీడీ ఉద్యోగులపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. తిరుమలకు వచ్చే భక్తులు తమ సూచనలు, నిబంధనలు పాటిస్తూ.. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలని సూచించింది.ఇక తిరుమలకు వచ్చే వెంకన్న భక్తులు తమ వెంట తీసుకువచ్చే వస్తువులపైనా టీటీడీ కీలక సూచనలు చేసింది. తిరుమలకు వచ్చే వాహనాల్లో నిషేధిత వస్తువులను తరలించకుండా అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు టీటీడీ తెలిపింది. నిషేధిత వస్తువులను గుర్తిస్తే.. అలిపిరి టోల్‌గేట్ స్కానింగ్ కేంద్రం వద్దనే సీజ్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు అలిపిరి వద్ద 261 డ్రోన్లు, 105 మెటా స్మార్ట్ గ్లాసెస్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు టీటీడీ వెల్లడించింది. తిరుమల క్షేత్రంలో భద్రత, గోప్యతను దృష్టిలో పెట్టుకుని శ్రీవారి భక్తులు.. డ్రోన్లు, స్మార్ట్ గ్లాసెస్ వంటి రికార్డింగ్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని విజ్ఞప్తి చేసింది.తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోందన్న టీటీడీ.. పరిమితికి మించి వస్తున్నప్పటికీ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించింది. వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, బ్రహ్మోత్సవాలు వంటి సమయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. నిర్దేశిత సమయానికే భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేలా అన్ని విభాగాలు సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది.



భారీగా పెరిగిన లడ్డూల విక్రయం

తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. గత ఆరు నెలలుగా కొండపై భక్తుల రద్దీ పెరిగింది.. ముఖ్యంగా వీకెండ్, సెలవు రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువా కనిపిస్తోంది. టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తుండటంతో స్వామివారి హుండీకి భారీగా ఆదాయం సమకూరుతోంది. గత రెండు, మూడు నెలలుగా వెంకన్నకు కాసుల వర్షం కురిసింది. తాజాగా ఆగస్టు నెలలోనూ స్వామివారికి భారీగా ఆదాయం వచ్చింది.తిరుమల శ్రీవారిని ఆగస్టు నెలలో 24,56,017 మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు వేంకటేశ్వరస్వామివారికి రూ.137.44 కోట్లు కానుకల రూపంలో సమర్పించారు. అలాగే1.30 కోట్ల లడ్డూలను విక్రయించారు. 10.50 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఆగస్టు నెలలో ఏకంగా మూడుసార్లు హుండీ ఆదాయం రూ.5 కోట్లు దాటింది. ఆగస్టు 18న అత్యధికంగా 6.12 కోట్ల ఆదాయం సమకూరింది. ఆగస్టు 16న అత్యధికంగా 97,014 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా.. ఆగస్టు 15న అత్యధికంగా 53,090 మంది తలనీలాలు సమర్పించారు. ఆగస్టు 19 నుంచి 28 మధ్య రద్దీ తీవ్రంగా ఎక్కువగా ఉంది.. ఆ సమయంలో దర్శనానికి గరిష్ఠంగా 24 గంటల వరకు సమయం పట్టింది.మరోవైపు రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని ఆధ్వర్యంలో 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో యాగాలు, జపాలు, పారాయణాలు నిర్వహిస్తున్నారు. ఆరుగురు ఋత్వికులు కారీరిష్టి యాగం చేపడుతున్నారు. 12 మంది ఋత్వికులు గోగర్భం తీర్థంలో నడుము లోతు నీళ్లలో నిల్చుని వరుణ, పర్జన్య మంత్రాలను పఠించారు. అదేవిధంగా ఏడు వేద శాఖలకు చెందిన 14 మంది ఋత్వికులు రామాయణం, భాగవతం, మహాభారతంలోని విరాటపర్వం పారాయణం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద విజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.టీటీడీ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో సెప్టెంబరు 4న గోకులాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీకృష్ణ జన్మదిన వేడుకలకు గోసంరక్షణశాల ఆధ్యాత్మిక వేదికగా నిలవనుంది. భక్తిభావాన్ని పెంపొందించేలా గోపూజతో పాటు వేదపఠనం, భజనలు, కోలాటాలు, సంకీర్తనలు, హరికథ తదితర కార్యక్రమాలను టీటీడీ నిర్వహించనుంది. గోకులాష్టమి రోజున ఉదయం 5 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారికి అభిషేకం, 6 గంటలకు వేణుగానం, 7.30 గంటలకు వేదపఠనం నిర్వహిస్తారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులచే భజనలు, కోలాటాలు, ఉదయం 8 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే శ్రీహరి సంకీర్తనలు ఆలపిస్తారు. ఉదయం 10 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, హారతి నిర్వహిస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. భక్తులకు స్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. సాయంత్రం టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని దివ్య లీలలు, గోసేవ మహత్యాన్ని వివరించే హరికథ నిర్వహించనున్నారు.

## 'కాలుష్యం కలుపుతున్నారు.. పన్నులు ఎగ్గొడుతున్నారు'

-మొదటిపేజీ తరువాయి

వెలిబుచ్చారు.

రాజమహేంద్రవరం నగరం మొత్తం దాదాపు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటే, ఆ మిల్లు నుంచి 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వస్తున్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వ్యర్థాల్లో పరిమితికి మించి కాలుష్య కారకాలు ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందన్నారు. లీటర్ నీటికి 36 మిల్లీగ్రాముల బయో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) ఉందని, నిర్ణీత ప్రమాణాల కంటే 20 శాతం అధికమని తెలిపారు. ఫాస్ఫేట్ 5.3 మిల్లీగ్రాములు, సల్ఫైడ్స్ 3.4 మిల్లీగ్రాములు ఉన్నట్లు చెప్పారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాలతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని వివరించారు.

కంపెనీని సీజ్ చేయొచ్చు కానీ

కాలుష్యం కారణంగా నీటిలో ఆక్సిజన్ శాతం తగ్గి జలచరాల మనుగడకు ఇబ్బంది అవుతోందని, గోదావరి నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బ తింటోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించి భూగర్భ జలాలు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పినా పాటించలేదని మండిపడ్డారు. మీ ఉల్లంఘనలకు పరిశ్రమలో కార్యకలాపాలు నిలిపివేసి కంపెనీని సీజ్ చేయొచ్చు, ఏకంగా లైసెన్స్ రద్దు చేయొచ్చన్నారు. అయినప్పటికీ పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందస్తు హెచ్చరికగా షోకాజ్ నోటీసులు ఇచ్చి తప్పుని సరిదిద్దుకునే అవకాశం ఇచ్చి మూడు నెలలైనా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్ కి సమన్స్ జారీ

కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సూచనలు కనీస స్పందన పూర్తిగా కొరవడిందన్నారు. అందుకే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణం ఆంధ్రా పేపర్స్ లిమిటెడ్?కి సమన్స్ జారీ చేసి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్, అదనపు అడ్వకేట్ జనరల్‌తో పాటు ప్రభుత్వ న్యాయవాదులు, స్టాండింగ్ కౌన్సిళ్లు ఇటువంటి ఉల్లంఘనలకు సంబంధించిన కేసుల విచారణను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజా ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా ముందుకు తీసుకువెళ్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఏపీలో లోకల్ బీపీ..

-మొదటిపేజీ తరువాయి

షురూ చేసింది. అటు, వైసీపీ కూడా ఎథికల్లీ, టెక్నికల్లీ, పొలిటికల్లీ అన్ని విధాలుగా లోకల్ హీట్‌కి ఎదురొడ్డి పోరాడాలని డిసైడైంది. అందుకోసం కావల్సిన అస్త్రాల్ని శస్త్రాల్ని తెగ వాడేస్తోంది. ఎన్నికలు మొదలుకాకముందే కాక రేపుతున్న లోకల్ పాలిటిక్స్.. అక్టోబర్ నెల వచ్చి, ఎన్నికల షెడ్యూల్ గనుక రిలీజైతే ఇంకెంత కేక పుట్టిస్తాయో కదా? వరుస అధికారిక కార్యక్రమాలతో బిజీ షెడ్యూల్‌తో సతమతం ఔతున్నా తన ముందున్న అతిపెద్ద రాజకీయ బాధ్యతను కూడా మర్చిపోయే మూడ్‌లో లేరు కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు. గురువారం క్యాబినెట్ సమావేశం ఐపోయ్యాక.. గంటన్నర సేపు మంత్రులతో ప్రైవేట్‌గా మాట్లాడారు సీఎం చంద్రబాబు. అన్నీ పక్కా పొలిటికల్ మాటర్సే. చర్చంతా స్థానిక సంస్థల ఎన్నికల చుట్టూనే తిరిగింది. పట్టణ స్థానికసంస్థలు, పరిషత్ ఎన్నికలు అక్టోబర్ ఆఖరుకల్లా పూర్తి చేస్తామని, ఆలోగా అన్ని లీగల్...

## పల్లె చెరువులకు కొత్త కళ

-మొదటిపేజీ తరువాయి

కళ్యాణ్ దార్శనికత, అభివద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతతో చెరువులకు కొత్త జీవం పోయడమే కాకుండా, వాటిని మరింత సమర్థవంతమైన సాగునీటి వనరులుగా తీర్చిదిద్దే దిశగా విస్తత స్థాయిలో అభివద్ధి పనులు చేపడుతున్నారు. చెరువుల ఆధునీకరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటం, సాగునీటి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతోపాటు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణాన్ని అందించాలన్న సమగ్ర లక్ష్యంతో ఈ అభివద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం మొత్తం రూ.50 కోట్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 26 చెరువులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అనంతపురం, పల్నాడు, శ్రీ సత్యసాయి, చిత్తూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఇప్పటికే చెరువుల అభివద్ధి పూర్తయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివద్ధికి పెద్దపీట వేస్తూ, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు సాగు నీటి వనరులు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే భూగర్భ జలాల వద్ధికి తోడ్పడనున్నాయి. చెరువుల ఆధునీకరణ ప్రక్రియలో భాగంగా చెరువు గట్ల బలోపేతం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు, ప్రవేశ ద్వారాల నిర్మాణం, సోలార్ లైట్ల ఏర్పాటు, సిట్టింగ్ బెంచ్‌ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు చెరువుల సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇస్తూ, వాటిని ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, వినోదానికి అనువైన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం పరిధిలోని వెదుళ్ల చెరువు, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పండూరు చెరువు, గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు, అనంతపురం జిల్లాలో గుడిశెలపల్లి చెరువు, నెల్లూరు జిల్లాలోని వింజమూరు, శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం తదితర చెరువులు పూర్తి స్థాయి అభివద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

## కూటమిలో మైక్రో మేనేజ్‌మెంట్

**ఏలూరు :** నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. నియోజకవర్గానికి చెందిన 25 కేపీఐ సూచీల్లో 23 మైనస్ ఉన్నాయని సభాముఖంగా స్పష్టం చేస్తూ, నోడల్ అధికారిని మార్చాలని కలెక్టర్‌ను ఆదేశించడం, అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకోవడం కలకలం రేపింది. పాలనా సంస్కరణలు, పనితీరు ఆధారిత నాయకత్వంపై చంద్రబాబుకు ఉన్న పట్టుకు ఇది నిదర్శనమే అయినా, మిత్రపక్ష ఎమ్మెల్యేను ప్రజల ముందే అలా నిలదీయడం కూటమి ధర్మానికి విఘాతం కలిగిస్తుందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ అధినేతగా సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను చంద్రబాబు వేదికలపై లేదా సమీక్షా సమావేశాల్లో హెచ్చరించడం దశాబ్దాలుగా వస్తున్న శైలి. టీడీపీ ప్రజాప్రతినిధులు ఆ వ్యాఖ్యలను పార్టీ పెద్ద ఇచ్చే హెచ్చరికగా పరిగణిస్తారు. కానీ, కూటమి భాగస్వామి అయిన జనసేన పార్టీ ప్రజాప్రతినిధి విషయంలో అదే వ్యూహాన్ని వర్తింపజేయడం పొలిటికల్ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమేనని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేలు నేరుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తుండటంతో, వారి పనితీరుపై చర్యలు లేదా హెచ్చరికలు ఉంటే అంతర్గత సమన్వయ కమిటీల ద్వారా లేదా పవన్ కళ్యాణ్ ద్వారా ఇప్పించడమే సరైన పద్ధతిగా చెబుతున్నారు. ఈ బహిరంగ వ్యాఖ్యల పట్ల జనసేన కేడర్, జనసైనికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యేకు పనితీరు సరిగా లేకపోతే సరిదిద్దే బాధ్యత తమ అధినేత పవన్ కళ్యాణ్‌ది అని, మైకుల ముందుకు వచ్చి ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఇమేజ్‌ను ప్రజల ముందు తగ్గించడం వల్ల రాబోయే రోజుల్లో గ్రౌండ్ లెవెల్‌లో కేడర్ మధ్య వైషమ్యాలు పెరుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. మిత్రపక్ష నాయకుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పబ్లిక్ వేదికలపై మాట్లాడటం వల్ల క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఉండాల్సిన ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెద్ద రాజకీయ వివాదానికి ఆజ్యం పోసే అవకాశముంది. రేపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, పాలనాపరమైన లోపాలున్న ఏదేని టీడీపీ ఎమ్మెల్యేను లేదా టీడీపీ మంత్రుల నియోజకవర్గాలను ఉద్దేశించి ఇదే తరహాలో వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయనే ప్రశ్న వస్తోంది. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ ప్రజాప్రతినిధులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తే, అది పొత్తు ధర్మానికి ముగింపు పలికి రెండు పార్టీల మధ్య పరస్పర దాడులకు దారితీస్తుంది.

# ఘనంగా జరిగిన వైయస్సార్సీపి ఆలమూరు మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు జన్మదిన వేడుకలు

**200 మంది పేదలకు అన్నదానం.**

**భారీ బాణసంచా కాల్పులతో వైసీపీ నాయకులు,**

**అభిమానుల మధ్య అనేక బర్త్ డే కేక్ కటింగ్స్.**

**ఆలమూరు సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి):**వైయస్సార్సీపి ఆలమూరు మండల కన్వీనర్,చెముడులంక మాజీ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు 53 వ జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా జరిగినాయి.తమ్మన శ్రీనివాసు కు ప్రత్యక్షంగానూ, ఫోన్ ద్వారాను, వాట్సాప్ ల ద్వారాను అనేక వందలాదిమంది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. తమ్మన పుట్టినరోజు సందర్భంగా రాజమండ్రిలోని పుష్కరాలు రేవులో సుమారు 200 మందికి అన్నదానం చేసినారు. గురువారం రాత్రి చెముడులంకలో శ్రీ ధనలక్ష్మి అమ్మవారి గుడి వద్ద భారీ బాణసంచా కాల్పులతో ఆలమూరు మండలంతో పాటు కొత్తపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన వైసీపీ నాయకులు,అభిమానులు, తమ్మన ఫాలోవర్స్ తెచ్చిన అనేక బర్త్ డే కేక్ లను కటింగ్



చేసినారు.జై చిర్ల, జై తమ్మన, తమ్మన శ్రీనివాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ ఆ ప్రాంతమంతా మారుమ్రోగినది. వైసీపీ నాయకులు, అభిమానులు తమ్మన కు దుశ్శాలువాలు కప్పి, పూలదండలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. వచ్చిన వారందరికీ తమ్మన శ్రీనివాసు ఆత్మీయ విందును ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా తమ్మన శ్రీనివాస్ మాట్లాడుతూ నా పుట్టినరోజు



సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసినారు.

## శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ప్యాపిలి పట్టణంలో



**ప్రజాజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 4**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో 04.09.2026 రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా ప్యాపిలిలో పూజా కార్యక్రమం జరుపుకోవడం జరిగినది. ప్యాపిలి గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని జన్మదినం చేసుకోవడంలో ప్రత్యేకంగా అనువు అణువునా వ్యాపించిన పరమాత్మ తన ధర్మాలను సంస్థాపన చేయడానికి భూమి మీద వెలసిన శ్రీ కృష్ణుడే దేవాదిదేవుడు కావున ఆయన జన్మదినం వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ప్రబోధా సేవా సమితి సభ్యులు కేశవులు రమణ మధు రామంజి డాక్టర్ సురేష్ కొత్తకోట గోపాల్ టి హరికృష్ణ సభ్యులందరూ పాల్గొనడం జరిగినది.

## గోకులమై మురిసిన గన్నవరం!

**ఎటపాక మండలంలో అంబరాన్నంటిన శ్రీకృష్ణాష్టమి సంబరాలు**

**తరలివచ్చిన భక్తజనం..యాదవ యువత**

**ఆధ్వర్యంలో నేత్రపర్వంగా వేడుకలు**





**ఎటపాక, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):** భగవద్గీతను బోధించి లోకానికి ధర్మాన్ని మార్గదర్శనం చేసిన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదిన వేడుకలు పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని యాదవ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామస్థుల విశేష భాగస్వామ్యంతో కన్నులపండువగా సాగాయి. ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ఆలయాలు, ప్రధాన కూడళ్లు విద్యుద్దీపాలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, అలంకరణలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. 'గోపాలకృష్ణ.. గోవిందా..' అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో వీధులన్నీ మార్మోగాయి. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, గ్రామస్తులు మహిళలు, పిల్లలతో కలిసి తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాల వితరణ ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో యాదవ ప్రముఖులు మద్దిబోయిన వీర ప్రకాష్, నల్లజాల భాస్కర్, నల్లజాల వీరభద్రం, నల్లజాల అప్పారావు, మద్దిబోయిన పార్థసారథి, పులుసు వెంకన్న, పులుసు పుల్లయ్య, వల్లభనేని సత్యనారాయణ, పులుసు రాము, మద్దిబోయిన సంతోష్, నంజాల భాస్కర్, పులుసు ఎంకన్న, యాలం అజయ్ గోస్, యాలం వెంకటేశ్వరరావులతో పాటు యాదవ సంఘం పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. భక్తిభావంతో కలిసికట్టుగా పండుగ జరుపుకోవడం గ్రామంలో ఐక్యతకు నిదర్శనమని పెద్దలు కొనియాడారు.

# జ్ఞానదాతల వేదన సమస్యల పరిష్కారానికై ప్యాపిలి డిమాండ్

**ఉపాధ్యాయ దినోత్సవం వేళ ఆవేదన స్వరం**

**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి**

**ప్యాపిలి (పత్రికాముఖం):** "ఆచార్య దేవోభవ" అని సమాజంలో ఉన్నతమైన స్థానంలో నిలిచిన ఉపాధ్యాయుడు నేడు అజ్ఞానపు చీకటితో కాకుండా, వ్యవస్థగత లోపాలతో, నిరంతర ఒత్తిడితో పోరాడుతున్నాడని ప్యాపిలి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్యాపిలి మండల శాఖ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిలర్ శ్రీ వెంకట నాయక్ గారి అధ్యక్షతన విలేకరుల సమావేశం మరియు చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ కిరణ్ కుమార్ గారు, ప్యాపిలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ మద్దిలేటి గారు మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని, ఉపాధ్యాయ లోకం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

### 1. బోధనేతర భారాలు తగ్గుతున్న ఆత్మగౌరవం

యాప్స్ మోజులో విద్యాబోధన దెబ్బతింటోంది: తరగతి గదిలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురువు, నేడు రోజంతా రకరకాల యాప్ లలో డేటా ఎంట్రీలకే సమయం కేటాయించాల్సి వస్తోంది. 'మేము ఉపాధ్యాయులమా లేక ఆపరేటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లమా?' అని ఉపాధ్యాయులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు.

**మానసిక ఒత్తిడి:** పాఠశాలల్లో కనీస నేర్పు ప్రత్యర్థం చేసినా ఇబ్బందులు ఎదురవుతుండటం, సమాజంలో ఉపాధ్యాయుడికి దక్కాల్సిన గౌరవం తగ్గుతుండటంపై ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు.

### 2. సీనియర్లపై 'టెట్' భారం ప్రమోషన్ల నిలుపుదల

**అనుభవాన్ని ప్రశ్నించే నిబంధనలు:** 20, 30 ఏళ్ల సుదీర్ఘ బోధనా అనుభవంతో వేలాది మందిని తీర్చిదిద్దిన సీనియర్, వయసు పైబడిన ఉపాధ్యాయుల ప్రమోషన్లకు ఇప్పుడు 'టెట్' నిబంధనను రుద్దడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే.

**వయోభారపు చిక్కులు:** పదవీ విరమణకు దగ్గర పడుతున్న వయసులో, మారుతున్న సిలబస్ మరియు ఆన్ లైన్ పరీక్షకు సిద్ధమవడం తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తోంది. టెట్ సాకుతో హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు నిలిపివేయడం ఏమాత్రం తగదు.

### 3. పీఆర్సీ జాప్యం తీవ్ర ఆర్థిక సంక్షోభం

**12వ పీఆర్సీ, డీఏ బకాయిలు:** పెరిగిపోతున్న నిత్యావసర ధరల వేళ రావాల్సిన 12వ వేతన సవరణ అమలు కాకపోవడం, పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలు, సరెండర్ లీవ్ డబ్బులు అందకపోవడంతో ఉపాధ్యాయ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి.

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ జాప్యం:** సుదీర్ఘ కాలం సేవమందించి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, కమ్యూటేషన్ వంటి ఆర్థిక ప్రయోజనాలు సమయానికి అందక, శేష జీవితాన్ని తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో గడపాల్సి వస్తోంది "గురువు ప్రశాంతంగా ఉంటేనే తరగతి గది బాగుంటుంది, సమాజం ప్రగతి సాధిస్తుంది. ఈ ఉపాధ్యాయ దినోత్సవం







నాడైనా ప్రభుత్వం స్పందించి సీనియర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి, పీఆర్సీని వెంటనే అమలు చేయాలి."


**డిమాండ్లు మరియు అభ్యర్థన:** తక్షణమే సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుండి మినహాయింపు ఇచ్చి పదోన్నతులు కల్పించాలని, పెండింగ్ డీఏలతో సహా 12వ పీఆర్సీని అమలు చేయాలని, ఉపాధ్యాయులను యాప్ ల భారాల నుండి విముక్తి చేయాలని ప్యాపిలి ఎస్టీయూ శాఖ డిమాండ్ చేస్తోంది.

# నేడు శనివారం అంగరంగ వైభవంగా గరుడాళ్వార్ విగ్రహ సంప్రోక్షణ

**ఆలమూరు సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి):**మండల కేంద్రం ఆలమూరులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన గరుడాళ్వార్ విగ్రహ సంప్రోక్షణ నేడు శనివారం అంగరంగ వైభవంగా జరగనుందని ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

### గరుత్మంతుని చరిత్ర

కశ్యప మహర్షి భార్యలు వినత, కద్రువ. వినత చాలా సున్నితమైన మనసు కలది, కాని కద్రువకు వినత అంటే ఇష్టం ఉండేది కాదు. వినత చెప్పే ప్రతి మాటను తప్పు పట్టడం, ఇదే పనిగా పెట్టుకునేది. ఒకరోజు ఉదయం వారిద్దరూ సముద్రతీరాన నడుస్తున్నారు. అప్పుడు వారికి ఒక తెల్లని గుర్రం కనిపించింది. ఇద్దరికీ దాన్ని చూసి ఎంత బాగుందో అని అనిపించింది. అప్పుడు వినత కద్రువతో "చెల్లి, ఆ గుర్రాన్ని చూసావా ఎంత బాగుందో. తెల్లగా పాలు లో నుండి మునిగి వచ్చినట్టుగా ఎంత తెల్లగా ఉంది." అని చెప్పింది. దానికి కద్రువ "ఆ గుర్రమా, అదేమీ తెల్లగా లేదు. దాని తోక నల్లగా ఉంది" అని చెప్పింది. వినత అందుకు "అదేంటి చెల్లి, మన ముందే అంత బాగా కనిపిస్తుంది కదా. నీకు నాకు వేరు వేరుగా ఎందుకు కనపడుతుంది. బాగా చూడు అంతా తెల్లగానే ఉంది కదా." అని అంది. "లేదు, అది నల్లగానే ఉంది." అని చెప్పి వెంటనే "నీ మాట కాదు నా మాట కాదు. మన కొడుకులను పిలిచి చూపిద్దాం. వాళ్ళు ఎలా చెప్తారో చూద్దాం. ఓడిపోయిన వాళ్ళు గెలిచిన వాళ్ళకి దాస్యం చేయాలి." అని చెప్పింది కద్రువ. అందుకు వినత సరే అని ఒప్పుకుంది.వెంటనే కద్రువ తన వంద మంది పిల్లలను పిలిచింది. విషయం అంతా చెప్పగా కొంత మంది పిల్లలు ఇలా అన్నారు "అమ్మ, ఎందుకమ్మా పెద్దమ్మను ఇబ్బంది పెట్టడం. ఆ గుర్రం మొత్తం తెల్లగానే ఉంది. మేము చూశాం అమ్మ. ఇది తప్పు కదా" అని చెప్పారు. దానికి కద్రువకు కోపం వచ్చింది, దాంతో "నా మాటకే ఎదురు చెబుతారా! మీరందరూ సర్పయాగంలో మరణిస్తారు పోండి." అని శపించింది. కొంతమంది పిల్లలు భయపడి తన అమ్మ మాట మన్నించాయి. రెండు పాములు వెళ్ళి ఆ గుర్రం తోకకు చుట్టుకున్నాయి.కద్రువ ఆ సాయంత్రం వినతను తీసుకొని వెళ్ళింది. ఆ సాయంత్రం ఆ మసక చీకటిలో ఆ గుర్రం తోక నల్లగా కనిపించింది. వినత తన ఓటమిని ఒప్పుకుంది. కద్రువకు దాస్యం చేస్తూ ఉండిపోయింది. తరువాత కొన్నాళ్ళకు వినతాదేవికి గరుత్మంతుడు జన్మించాడు. అతను తన తల్లి దగ్గరికి వచ్చి "అమ్మ, నిన్ను నేను ఈ దాస్యం నుంచి విడిపిస్తాను. నిన్ను ఈ పరిస్తితిలో చూడలేకపోతున్నాను. పినతల్లి కాళ్ళ మీద అయినా పడి నిన్ను దాస్యం నుంచి విముక్తి చేయిస్తాను." అని చెప్పాడు.గరుత్మంతుడు కద్రువ దగ్గరకు వెళ్ళి "తల్లి, నా తల్లిని ఈ దాస్యం నుంచి విముక్తురాలిని చెయ్యి. అందుకు బదులుగా నీకు ఏమి కావాలి అంటే అది నేను చేస్తాను." అని గరుత్మంతుడు కోరతాడు.



"నాకు స్వర్గలోకంలో ఉన్న అమృతం కావాలి తెచ్చి ఇవ్వు, అప్పుడు నీ తల్లిని విముక్తురాలిని చేస్తాను." అని కద్రువ చెప్పింది.వెంటనే గరుత్మంతుడు వాయువేగంతో స్వర్గలోకానికి పయనం అయ్యాడు. అక్కడ అమృతం కోసం ఇంద్రుడితో బాగా యుద్ధం చేశాడు. దానితో ఇంద్రుడు వజ్రాయుధాన్ని ప్రయోగించాడు. అయితే ఆ ఆయుధానికి గరుత్మంతుని రెక్కలోంచి ఒక ఈక మాత్రమే రాలి పడింది. ఇంద్రునికి గరుత్మంతుని శక్తి అర్థమయ్యింది. ఇక యుద్ధాన్ని విరమించి నాయనా! ఈ అమృతభాండాన్ని తీసుకెళ్లి నీ పినతల్లికి ఇస్తే ఆమె తన కుమారులకు ఈ అమృతాన్ని ఇస్తుంది. వారు ఈ అమృతాన్ని తాగి అమరులు అయితే ఇక మానవులు బతికేది ఎలా? అని ప్రశ్నించారు. అయితే తన తల్లి దాస్య విముక్తి కోసం ఇచ్చిన మాట తప్పడం కుదరదని తప్పకుండా తాను అమృతాన్ని తన పినతల్లికి ఇస్తానని గరుత్మంతుడు చెప్పాడు. అప్పుడు ఇంద్రుడు అతనితో నాయనా ఒక పని చెయ్యి. నీవు అమృత కలశాన్ని పట్టుకుని వెళ్ళి మీ పినతల్లికి ఇచ్చి దర్భాసనముపై ఉంచి స్నానాదులు ముగించి అప్పుడు అమృతపానం చేయమని చెప్పు అని చెప్పి ఆ కలశాన్ని అతనికి ఇచ్చాడు. గరుత్మంతుడు ఆ అమృతభాండాన్ని తీసుకుని వెళ్ళి కద్రువకు ఇచ్చి "తల్లి, ఇదిగో నువ్వు అడిగిన అమృతం. నా తల్లిని విముక్తి చెయ్యి" అని గరుత్మంతుడు అడుగుతాడు. కద్రువ, వినతను దాస్యవిముక్తి లభించింది. కద్రువ ఆ అమృతాన్ని తీస్కుంటూ ఉండగా "తల్లి, ఈ అమృతం మహా పవిత్రం అయ్యినది. ఇది ఎక్కడ పడితే అక్కడ పెట్టకూడదు. కింద దర్భగడ్డి వేసి ఇక్కడే పెడతాను. మీరు స్నానం చేసి వచ్చి ఈ అమృతాన్ని తాగొచ్చు" అని గరుత్మంతుడు చెప్తాడు. కద్రువ తన పిల్లలు స్నానం కోసం అని వెళ్ళగానే ఇంద్రుడు వచ్చి ఆ అమృత బాండాన్ని తీసుకొని వెళ్ళిపోయాడు. ఆ తరువాత శ్రీ మహావిష్ణువు వాహనంగా గరుత్మంతుడు మారి ఆయన సేవలో తరిస్తున్నారు. ఈ విధంగా తల్లి దాస్య విముక్తి కోసం ఇంద్రునితో తలపడిన మహోన్నత మూర్తి గరుత్మంతుడు. ఆయన విగ్రహాన్ని మన ఆలయంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో గొప్పదని ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు, ఖండవిల్లి ప్రభాకరాచార్యులు తెలియజేశారు. కావున అందరూ తరలివచ్చి విగ్రహ సంప్రోక్షణ కార్యక్రమాలు వీక్షించి తరించాలని పిలుపునిచ్చారు.

## కోనసీమ జిల్లాలో అల్లవరం మండలం బోడసకుర్ర గ్రామంలో పిచ్చికుక్క స్వైరవిహారం

**అంబేద్కర్ కోనసీమ జిల్లా సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలో దాదాపు నలుగురిని కరిచినట్టుగా సమాచారం ఈరోజు మూడు గంటల సమయంలో బోడసకుర్ర గ్రామంలో భయాందోళనలో గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటున్న గ్రామ ప్రజలు తెలిసిన సమాచారం వరకు కాలాడి కౌశిక్ ఐదు సంవత్సరాలు సంఘాన్ని లోహిత్ వర్మ ఏడు సంవత్సరములు నార్లగంటి జ్యోతి ఐదు సంవత్సరాలు బండారు అఖిల్ ఐదు సంవత్సరాలు వీరిని కలిసినట్టుగా గ్రామస్తులు గుర్తించారు, అయితే ఇద్దరినీ ఏరియా హాస్పిటల్ అయినటువంటి అల్లవరం గవర్నర్ గవర్నమెంట్ హాస్పటల్లో చేర్చగా సరైనటువంటి వైద్యం అందించని పరిస్థితుల్లో



పేషెంట్లు మరి ఇద్దరిని ప్రైవేటు హాస్పిటల్లో తిప్పుతున్నట్టుగా సమాచారం,అయితే బోడసకుర్ర గ్రామపంచాయతీ ఏ చర్యలు తీసుకున్నట్టు గ్రామపంచాయతీ నిద్రపోతుందా ప్రజలు సమస్యలు వీళ్లకు పట్టవా కూటమి ప్రభుత్వంలో అధికారులు పనితీరు పూర్తిగా అటకెక్కింది ప్రజలు పరిపాలన గాలికి వదిలేసి పంచాయితీలో నిధులను దోచుకుంటూ కార్యకలాపాలను సాగిస్తున్నారు,అయితే కూటమి ప్రభుత్వం అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా అన్ని రంగాల్లోనూ అనగా లాకప్ డెత్ లోను చిన్నారులపై లైంగిక వేధింపులు డిఎస్సీలో అక్రమాలు రాజధాని అమరావతి పేరట దోపిడీలు ఇసక మట్టి గంజాయి వీటి అక్రమాదినపైనే ప్రభుత్వం దృష్టి పెట్టింది కానీ ప్రజల సమస్యలు ప్రజల అవసరాలు గాలికి వదిలేసి ఎప్పుడు జగన్ గారు జగన్ గారు అన్యాయుల మీదే దుమ్మెత్తి పోస్టు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపటం తప్ప ప్రభుత్వ చేయవలసిన పనులు చేయకుండా దోచుకునే కార్యక్రమంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎప్పటికైనా మేల్కొని ప్రజల సమస్యల పట్ల వెంటనే స్పందించాలని ఈ పిచ్చికుక్క సైని విహారం చేసి నలుగురిని కరిచిందంటే వాడు వారి ప్రాణాలకు భద్రత గాలికి వదిలేసినట్లే కదా గవర్నమెంట్ హాస్పిటల్లో సరైన వైద్యం కరువైందని ఆరోగ్యశ్రీ ఎలాగా అటుకెక్కిందని అందరికీ తెలుసు ఈ దౌర్భాగ్యమైన ప్రభుత్వంలో ఎవరికి మనశ్శాంతి లేదు అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతూనే ఉన్నారు ఉన్న హామీలను ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ప్రజలపై ఎదురుదాడి ప్రతిపక్షంపై గొంతు నిలమే కార్యక్రమాలు చేపడుతుంది అందుచేత ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదలకుండా వెంటనే అడ్మినిస్ట్రేషన్ గాడిలోపెట్టుకోవాల్సిందిగా కూటమి ప్రభుత్వానికి హితో పలుకుతున్న అదే కాకుండా వారికి అయ్యే ఖర్చును వెంటనే ప్రభుత్వం భరించాలని ఆ దిశగా అడుగులు వేసి బోర్ పిచ్చికుక్క బాధితులను వెంటనే ఆదుకోవాలని వైయస్సార్ రాష్ట్ర ఆర్టిఐ జోన్ -టు అధ్యక్షులు కొల్లు త్రినాధ వర్మ డిమాండ్ చేస్తున్నారు

## ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం: సీపీఐ



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాయకులు విమర్శించారు. స్థానిక జేవీ భవన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ కార్యదర్శి పి. బాలు, రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేల్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ప్రజల నుంచి ఓట్లు పొందారని, అధికారంలోకి వచ్చిన అనంతరం కూటమి ప్రభుత్వం ఆ హామీలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు, భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమని వారు అన్నారు. సర్వేలు నిర్వహించి పక్కా పాసుపుస్తకాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ఆర్భాటాలు చేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. బద్వేలు నియోజకవర్గంలో వందలాది మంది ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారంతా అద్దె ఇళ్లలో చాలీచాలని బతుకులు సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు జి.ఎల్. నరసింహ, పడిగే వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ నాయకుడు సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఎస్ఆర్ఎం బిల్లర్స్ చేయూత

**---వాలీబాల్ యువ క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తుల అందజేత**

**--- బిల్డర్స్ అధినేత శివారెడ్డి పై ప్రశంసల జల్లు**




**సెప్టెంబర్ 4 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం నగరం లో క్రీడలను ప్రోత్సహించడానికి ఎప్పుడు ముందు ఉండే ఎస్ఆర్ఎం బిల్లర్స్ అధినేత శివారెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు... నగరంలోని యువ వాలీబాల్ క్రీడా కారులు అడిగిన తక్షణమే ఆయన 20 మందికి దాదాపు 20,000 విలువచేసే వాలీబాల్ దుస్తుల కిట్లను క్రీడాకారులకు అందజేశారు... దీంతో క్రీడాకారులు శివారెడ్డిని ప్రశంసలతో ముంచేత్తుతున్నారు ...పిటిసిలో గతంలో కూడా కబడ్డీ క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తుల కిట్లు అందజేయడంతో పాటు వారికి ప్రత్యేకమైన కబడ్డీ షూ అందజేశారు అలాగే పి టి సి లో క్రీడాకారులు సేద తీరడానికి సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు... ప్రస్తుతం నగరంలో వాలీబాల్ క్రీడాకారులు కోరిన వెంటనే వారికి దుస్తుల కిట్లు పిటిసి మైదానంలో వారి ప్రతినిధులు బెడుదూరి చంద్రశేఖర్ రెడ్డి, కేశవ నాయుడులు కలిసి యువ క్రీడాకారులకు దుస్తుల కిట్లు పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెదశంకర్లపూడిలో ఘనంగా ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గౌరవ శాసనసభ్యుల వారి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలు, ఇబ్బందులను ప్రజలు నేరుగా శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువచ్చారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, పింఛన్లు, రోడ్లు, తాగునీటి సమస్యలు, భూ సమస్యలు తదితర అనేక అంశాలపై బాధితులు వినతి పత్రాల రూపంలో తమ గోడును వినిపించారు. బాధితులు అందజేసిన ప్రతి ఒక్క వినతి పత్రాన్ని శాసనసభ్యుల వారు ఎంతో ఓర్పుతో, శ్రద్ధగా విని, వారి సమస్యలను అర్థం చేసుకున్నారు. వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, అధిక శాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం విశేషం. దీంతో తమ సమస్యలు తక్షణమే పరిష్కారం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తక్షణ పరిష్కారం సాధ్యం కాని కొన్ని సమస్యల విషయంలో కూడా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని శాసనసభ్యుల వారు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం పట్ల ప్రజలు అత్యంత సంతృప్తిని వ్యక్తం చేశారు. తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు చెప్పుకునే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ ఉన్న వాళ్లపై డోన్ ఏపీజేపిఎస్, డి.ఎస్.పి కి ఫిర్యాదు



**డోన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4,** నంద్యాల జిల్లా డోన్ పట్టణం లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి యూనియన్ నాయకులు, పాత్రికేయులు, డోన్ డిఎస్పి శ్రీనివాసులను కలిసి, జర్నలిస్టుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న యూనియన్ పైఫిర్యాదు చేశారు. ప్రభుత్వ, ప్రవేటు సంస్థల కార్యాలయాల వద్దకు వెళ్లి అక్రెడిటేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టులమంటూ ఒక కరపత్రం తయారుచేసి అందరికీ పంచి ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద కొందరు చేస్తున్న ప్రచారంపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. డోన్ అక్రెడిటేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పేరుతో కొందరు వ్యక్తులు ఇతర జర్నలిస్టులను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తమకే అక్రెడిటేషన్ ఉందనే భావన కలిగించే విధంగా ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన కార్యక్రమాల్లో తామే గుర్తింపు పొందిన అక్రెడిటేషన్ జర్నలిస్టులమంటూ ప్రచారం చేయడం వల్ల నిజమైన జర్నలిస్టుల గౌరవానికి భంగం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల గుర్తింపు, అక్రెడిటేషన్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, వాటిని పక్కనపెట్టి వ్యక్తిగతంగా ఒక యూనియన్ పేరును ఉపయోగించుకుని ప్రచారం చేయడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యల వల్ల జర్నలిజం వృత్తిపై ప్రజల్లో తప్పుడు అభిప్రాయాలు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ అనేది సంబంధిత ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారికంగా మంజూరయ్యే గుర్తింపు అని, దానిని ఎవరు వ్యక్తిగతంగా ప్రకటించుకునే అవసరం లేదని, లేదా ఇతరులపై ఆధిపత్యం ప్రదర్శించే అంశంగా ఉండకూడదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, విలేకరుల వృత్తి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదని, భవిష్యత్తులో జర్నలిస్టుల మధ్య విభేదాలు, అపోహలు సృష్టించే విధంగా ఎవరూ వ్యవహరించకుండ తగిన చర్యలు తీసుకోవాలని డోన్ రిపోర్టర్స్ మిత్రులుఅందరూ స్నేహబంధంగా ఉండాలని, ఏపీజేపిస్ నియోజకవర్గ కమిటీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో ఏపీజేపిఎస్ యూనియన్ నాయకులు పాత్రికేయులు పాల్గొన్నారు,

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మెరుగైన రహదారి వ్యవస్థ అత్యంత కీలకం





**రూ.1.50 కోట్ల సాస్కీ నిధులతో నిర్మించనున్న రెండు బీటీ రోడ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బండారు...**

**ఆలమూరులో రూ.80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

**ఆలమూరు సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి):**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మెరుగైన రహదారి వ్యవస్థ అత్యంత కీలకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలకు రహదారులు తోడ్పడ తాయని తెలిపారు. శుక్రవారం ఆయన నియోజకవర్గంలోని ఆలమూరు గ్రామాల్లో రూ.1.50కోట్ల సాస్కీ నిధులతో చేపట్టిన రెండు బీటీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రూ.90 లక్షలతో ఆలమూరు పల్లిపేట నుంచి సూర్యారావుపేట వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. తదుపరి ఆలమూరులో రూ. 80 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రహదారులను ప్రారంభించారు.

# మన్యంలో విరిసిన 'వైద్య' కుసుమం!

**నీట్‌లో సత్తా చాటిన ఆదివాసీ బిడ్డ కాక వర్షిణి ప్రియ**

**మంగళగిరి ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో**

**ఎంబీబీఎస్ ఉచిత సీటు కైవసం**

**ఎటపాక, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):**మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఓ ఆదివాసీ యువతి పట్టుదలతో శ్రమించి జాతీయ స్థాయిలో తన సత్తా చాటింది. పోలవరం జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన కాక వర్షిణి ప్రియ వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో ఉత్తమ ర్యాంక్ సాధించి మెరిసింది. తొలి రౌండ్ కౌన్సెలింగ్‌లోనే గుంటూరు జిల్లా మంగళగిరిలోని ప్రతిష్ఠాత్మక ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు దక్కించుకుని యావత్ మన్యం ప్రాంతానికే గర్వకారణంగా నిలిచింది.

**లక్ష్యం దిశగా సాగిన కాక వర్షిణి ప్రియ ప్రస్థానం**

కృష్ణవరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు కాక రాజు, పూజితల కుమార్తె వర్షిణి ప్రియ. చిన్ననాటి నుంచే చదువులో చురుగ్గా ఉంటూ డాక్టర్ కావాలనే బలమైన ఆకాంక్షను పెంచుకుంది. ఏజెన్సీ ప్రాంతంలో వనరులు, మౌలిక వసతులు పరిమితంగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించి క్రమశిక్షణతో కూడిన ప్రణాళికతో నీట్ పరీక్షకు సిద్ధమైంది. తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, తన సొంత కష్టం తోడవడంతో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాన్ని నమోదు చేసింది. దృఢ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ఈ విజయంతో నిరూపితమైంది.



ఎంబీబీఎస్ సీటు సాధించిన కాక వర్షిణి ప్రియ కుటుంబ సభ్యులతో

వర్షిణి ప్రియ ఎంబీబీఎస్ సీటు సాధించిన సమాచారం తెలియగానే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తమ కుమార్తె పట్టుదలతో శ్రమించి లక్ష్యాన్ని చేరుకోవడంపై తల్లిదండ్రులు రాజు, పూజిత భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా బంధువు లు, స్థానికులు ఆమె నివాసానికి చేరుకుని అభినందనలు తెలిపారు. వర్షిణి ప్రియ సాధించిన ఈ ఘనత ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు, ముఖ్యంగా గిరిజన యువతకు గొప్ప స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. భవిష్యత్తులో వైద్యురాలిగా ఎదిగి, పేద గిరిజన ప్రజలకు నిస్వార్థ సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు.



నీట్‌లో ప్రతిభ చాటి ఎంబీబీఎస్ సీటు సాధించిన కాక వర్షిణి ప్రియ

## వరుణ దేవుని కటాక్షం కోసం101 బిందెల జలాభిషేకం

**భక్తిశ్రద్ధలతో శ్రీ పేట బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..**

**సకాలంలో వర్షాలు కురవాలని వేడుకోలు**

**హొళగుంద, సెప్టెంబర్ 04, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలో శ్రీ పేట బసవేశ్వర స్వామి ఆలయంలో వరుణ దేవుని కటాక్షం కోసం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం రాత్రి స్వామివారికి 101 బిందెల నీటితో జలాభిషేకం నిర్వహించి, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పెద్ద బావి వద్ద గంగామాతకు భక్తులు విశేష పూజలు సమర్పించారు. అనంతరం రాత్రంతా భజనలు నిర్వహిస్తూ భక్తిని చాటుకున్నారు. శుక్రవారం వేకువజామున శ్రీ పేట బసవేశ్వర స్వామికి జలాభిషేకం, గంధాభిషేకం, రుద్రాభిషేకం, ఆకుపూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పెద్ద ఎత్తున పూలమాలలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ లోకక్షేమం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం, రైతుల సంక్షేమం, పంటలు సమృద్ధిగా పండడం, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామివారికి 101 బిందెల నీటితో





ప్రత్యేక అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి న్యూస్ సాలూరు

# సాలూరు శివార్లలో 'ట్రామడాల్' కలకలం!

నిర్జన ప్రాంతాల్లో ఖాళీ ఇంజక్షన్ ప్యాకెట్లు.. వినియోగించిన సిరెంజీలు

నియంత్రిత ఔషధాలు బహిరంగ ప్రదేశాలకు ఎలా చేరుతున్నాయి?

సరఫరా మూలాలపై నిఘా పెట్టాల్సిన అధికారులు





**సాలూరు, సెప్టెంబర్ 4:** సాలూరు పట్టణ శివారు ప్రాంతాల్లో బయటపడుతున్న కొన్ని ఆనవాళ్లు ఆందోళన కలిగిస్తున్నాయి. జనసంచారం తక్కువగా ఉండే నిర్జన ప్రదేశాల్లో ట్రామడాల్ హైడ్రోక్లోరైడ్ ఇంజక్షన్‌కు సంబంధించిన ఖాళీ ప్యాకింగ్ స్ట్రిప్‌లు, వినియోగించినట్లు కనిపిస్తున్న సిరెంజీలు కనిపించడం చర్చనీయాంశంగా మారింది. ఒకటి రెండు చోట్ల కాకుండా పలు ప్రదేశాల్లో ఇలాంటి వస్తువులు కనిపిస్తున్న నేపథ్యంలో వీటి మూలం, వినియోగం, సరఫరా వ్యవస్థపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఫొటోల్లో కనిపిస్తున్న ప్యాకింగ్‌లపై అని ముద్రించి ఉంది. దీంతో ఈ అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే కేవలం ఖాళీ ప్యాకింగ్‌లు, సిరెంజీలు లభించడాన్ని బట్టి అవి అక్రమంగా విక్రయించబడ్డాయని నిర్ధారించడం సాధ్యం కాదు. వాటి మూలాన్ని అధికారులు శాస్త్రీయంగా, రికార్డుల ఆధారంగా గుర్తించాల్సి ఉంటుంది.

**అసలు ఎక్కడి నుంచి వస్తున్నాయి?**

ట్రామడాల్ వైద్య రంగంలో నొప్పి నియంత్రణ కోసం ఉపయోగించే ఔషధం. అయితే దీనిపై సాధారణ మందులతో పోలిస్తే ప్రత్యేక నియంత్రణలు ఉన్నాయి. వైద్య అవసరాల కోసం చట్టబద్ధంగా సరఫరా అయ్యే ఔషధం బయటకు వచ్చిన తర్వాత దాని వినియోగం, నిల్వ, విక్రయ విధానం కూడా కీలకంగా మారుతుంది. అందుకే సాలూరు పరిసరాల్లో ఇలాంటి ప్యాకింగ్‌లు వరుసగా కనిపిస్తుంటే "ఈ ఇంజక్షన్లు ఎక్కడి నుంచి వచ్చాయి?" అనే ప్రశ్నకు సమాధానం కనుగొనాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

**రికార్డుల్లో ఏముంది?**

ట్రామడా


# డోన్,శ్రీ కృష్ణాష్టమి పండుగ ఘనంగా జరిగినది




**డోన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4,** నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందు గవర్నమెంట్ ఐటిఐ దగ్గరఉన్న శ్రీ రాధాకృష్ణ గుడి నిర్మాణం అవుతున్న కృష్ణ మందిరమున శుక్రవారం శ్రీకృష్ణ అష్టమి సందర్భముగా ప్రజలు, భక్తులు ,యాదవ సోదరి ,సోదరీమణులు, అధిక సంఖ్యలో హాజరై బ్రాహ్మణుల చేత శ్రీకృష్ణునికి అభిషేకము, గోపూజపూజా, కార్యక్రమలో అందరూ పాల్గొని నైవేద్య ప్రసాదములు పెట్టి, శ్రీకృష్ణ పరమాత్మునికి మనసు పూర్తిగా పూజలు చేశారు నైవేద్యమును పంచుకున్నారు అంతేకాకుండా ఉదయం 10 గంటలకు పూజ అయిపోయిన తర్వాత శ్రీకృష్ణుని రథములో ఊరేగింపుగా గుడి మందిరము నుండి కొత్త బస్టాండ్ పైన పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ లో తిరిగి గుడి మందిరమునకు వచ్చేదాకా ప్రతి ఒక్కరు పాల్గొని మేళ తాళాలతో డ్రమ్స్ తో ఉత్సవ విగ్రహమును ఊరేగించారు, మధ్యాహ్నము రెండు గంటల నుండి అన్నదాన కార్యక్రమంలో జరిగినవి శ్రీకృష్ణ పండుగ కన్నుల విందుగా రంగ రంగ వైభవంగా ఆనందాలతో జరుపుకున్నామని యాదవ సోదరీమణులు భక్తులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ పండుగ విజయవంతముగా జరిపినందుకు అందరికీ అభినందనలని డోన్ శ్రీకృష్ణ కమిటీ తెలిపారు వచ్చే సంవత్సరం కృష్ణ మందిరం నిర్మాణం పూర్తయి కొత్త మందిరంలో కృష్ణాష్టమి జరుపుకోవాలని అందరూ కోరుకున్నారు ప్రతి ఒక్కరూ గుడి నిర్మాణమునకు సహాయ సహకారాలు అందించాలని శ్రీకృష్ణ కమిటీ తెలిపారు, జై కృష్ణ, జై జై కృష్ణ, జై కృష్ణ ,జై జై కృష్ణ అనే నినాదాలతో డోన్ ప్రాంతం పండుగ వాతావరణం నెలకొంది, భక్తులకు, ప్రజలకు ,ఎవ్వరికీ ఏ ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు ప్రతి విషయం ఆలోచించి, అన్ని సౌకర్యాలు కల్పించినందుకు,విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులకు భక్తులు శుభాభినందనలు తెలిపారు,

## వీధి కుక్కల స్వైర విహారం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్న వాహనదారులు

మండల పరిధిలో గల పలు గ్రామాల్లో వీధి శునకాల బెడద అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్** వేగేశ్వరపురం గ్రామం నుండి తాళ్లపూడి వరకు ఉన్న ప్రధాన రహదారిపై వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తూ వాహనదారులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులను వెంటపడి తరుముతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి.అంతేకాకుండా మండల పరిధిలోని పలు గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది గ్రామాల్లోని ప్రధాన రహదారులు, వీధుల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి వేళల్లో రహదారిపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇప్పటికే పలువురిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలు ఉన్నా, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ముడియం చిన్ని ఎన్నిక



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 1 2 3 తేదీలలో నెల్లూరు నగరంలో నిర్వహించడం జరిగిందని ఈ రాష్ట్ర మహాసభలలో బద్వేల్ పట్టణానికి చెందిన ముడియం చిన్నిని డివైఎఫ్ ఐ రాష్ట్ర కమిటీకి ఎన్నిక చేయడం జరిగిందని ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నికైన ముడియం చిన్ని మాట్లాడుతూ.... రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు లేక ఇతర దేశాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని వారు తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు మేం అధికారంలోకి వస్తే ప్రత్యేక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ జిల్లాలో సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఈ జిల్లాకు కొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని దాని ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దానికి వీలుంటుందని వారు తెలిపారు నిరుద్యోగ సమస్యల పైన పోరాడుతున్నటువంటి ఏకైక యువజన సంఘం డివైఎఫ్ఐ మాత్రమేనని వారన్నారు నిరుద్యోగులు సమస్యలతో పాటు జిల్లాలో పరిశ్రమల కోసం ఉపాధి అవకాశాల కోసం జిల్లా అభివృద్ధి కోసం డివైఎఫ్ఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ రాష్ట్ర కమిటీ ఎన్నిక చేసినటువంటి ఆలిండియా నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్వీ విద్యామందిర్ హైస్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**రాయచోటి సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** ఎస్వీ విద్యామందిర్ హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థుల కోసం వివిధ సాంస్కృతిక, సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మం, న్యాయం వైపే నిలిచారని అన్నారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా విద్యార్థులు ధర్మం, నిజాయితీ, న్యాయం మార్గాన్ని విడిచిపెట్టకూడదని సూచించారు. శ్రీకృష్ణుడు తల్లిదండ్రులను ప్రేమించి, గురువులను గౌరవించి, స్నేహితులతో ఆప్యాయంగా మెలిగారని, విద్యార్థులు కూడా అదే విలువలను జీవితంలో పాటించాలని తెలిపారు. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆటలు, పాటలు, కోలాటం, ఉట్టి కొట్టే కార్యక్రమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను సందడిగా మార్చారు. ముఖ్యంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ శ్రీ నాగేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకృష్ణుని బోధనలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

## వై.ఆదిలక్ష్మి గారిని పలకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి మురళీరాజు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బిఎస్ వి ప్రసాద్** కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న జగ్గంపేట మండలం జె.తిమ్మాపురం గ్రామానికి చెందిన లివై.ఆదిలక్ష్మి ఇటీవల కాలంలో ఆరోగ్యం బాలేని కారణంగా ఆదిలక్ష్మి ని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు కలిసి వారిని పరామర్శించి వారికి నేనున్నాను అనే ధైర్యాన్ని కలిగి చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంటజువ్వల దొరబాబు ,దాడి పుత్రయ్య ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**జీలుగుమిల్లి : 04 సెప్టెంబర్ జీలుగుమిల్లి : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు, ఉదయం శ్రీకృష్ణుని పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు,విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణాలు,గోపికల వేష ధారణలతో అలరించారు మరియు బాలకృష్ణుడు వేషధారణలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి,సాయంత్రం ఉట్టికొట్టే సంబరాలు అత్యద్భుతంగా జరిపారు, సంబరాల్లో ఉట్టికొట్టిన వారికి నగదు పురస్కారాన్ని సుబ్బారెడ్డి,చిన్న బాబు,రవి తేజ, నాగరాజు అందించారు, ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి శేషగిరి,జిలుగుమిల్లి ఉపసర్పంచ్, వేదుల జనార్ధనరావు,బొంతు రవితేజ, బొంతు నాగరాజు, కూరాకుల రామాంజనేయులు, ఉపాధ్యాయులు వి. కామేశ్వరి, పి. అమల, పేరం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ప్యాపిలి మండలం ఏనుగుమరి గ్రామంలో



**ప్రజాజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 4**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4 నుండి సెప్టెంబర్ 12 వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి పూజలు వేడుకలు ఏనుగుమరి గ్రామంలో పూజా కార్యక్రమం జరుపుకోవడం జరిగినది. త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని జన్మదినం చేసుకోవడంలో ప్రత్యేకంగా అనువు అణువునా వ్యాపించిన పరమాత్మ తన ధర్మాలను సంస్థాపన చేయడానికి భూమి మీద వెలసిన శ్రీ కృష్ణుడే దేవాదిదేవుడు కావున ఆయన జన్మదినం వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ప్రబోధా సేవా సమితి సభ్యులు అరిగెల సుధాకర్, మెపూరి కృష్ణ, మెపూరి లక్ష్మీనారాయణ, అరిగెల శివ, సంఘటి రామాంజనేయులు, ఘవుంది సుధాకర్, సంఘటి సురేష్, జ్యోతి రామాంజనేయులు, రమేష్ ఎ=హా, సభ్యులందరూ పాల్గొనడం.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సూక్ష్మ చిత్రాలు.




**ముత్తుకూరు ,సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయ దినోత్సం సందర్భంగా శుక్రవారం సూక్ష్మ చిత్రకారుడు సోమ పద్మా రత్నం సూక్ష్మ చిత్రాలు చిత్రీకరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సూక్ష్మ చిత్రాలను కళా నైపుణ్యంతో వేశారు. నెమలి పించం, చాక్ పీస్ లపై ఈ చిత్రాలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిఠాపురం బైపాస్ రోడ్డులో ప్రమాదం: లారీని తప్పించబోయి స్కూటీ అదుపుతప్పి మహిళలకు గాయాలు..

**కాపాడిన జనసేన నేత ఓదారి కిషోర్**



**పిఠాపురం (ప్రజా జ్యోతి)** పిఠాపురం బైపాస్ రోడ్డులో శుక్రవారం నాడు ఊహించని విధంగా జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వేగంగా దూసుకొచ్చిన మృత్యుశకటాన్ని తప్పించబోయిన క్రమంలో ఇద్దరు మహిళలు ప్రమాద బారిన పడ్డారు.స్థానికులు అందించిన హృదయ విదారక వివరాల ప్రకారం.. ఇద్దరు మహిళలు తమ స్కూటీపై బైపాస్ రోడ్డు గుండా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో వారి వెనుక వైపు నుండి ఒక లారీ అతివేగంగా దూసుకొచ్చింది. ఆ వేగాన్ని చూసి భయాందోళనకు గురైన మహిళలు, లారీ తమను ఢీకొట్టకుండా తప్పించుకు నేందుకు ప్రయత్నించారు. ఆ కంగారులో స్కూటీ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి.

**సమయానికి దేవుడిలా స్పందించిన జనసేన నేత ఓదూరి కిషోర్**

ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో వెళ్తున్న జనసేన ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ మానవత్వంతో తక్షణమే స్పందించారు. రక్తపు తో ఉన్న మహిళల పరిస్థితిని చూసి చలించిపోయిన ఆయన.. క్షణం కూడా ఆలస్యం చేయకుండా సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించి, గాయపడిన మహిళలను అత్యంత జాగ్రత్తగా ఆసుపత్రికి తరలించేందుకు స్వయంగా ముందుకు వచ్చారు. సకాలంలో ఆయన స్పందించి అంబులెన్స్‌లో ఆసుపత్రికి పంపడంతో, మరోసారి మానవత్వం చాటుకున్నారు అని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని కసాపురం రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో గుంతకల్లు మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గుమ్మనూరు నారాయణస్వామి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చిన్నారులు ఆటపాటలతో, శ్రీకృష్ణుని వేషధారణలతో సందడి చేస్తూ ఆనందోత్స వాల మధ్య జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఉత్సాహం, భక్తుల సందడి మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రీకృష్ణుని ఆశీస్సులతో గుంతకల్లు ప్రజలందరూ సుఖసంతోషా లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## వైసిపి కార్యకర్త మృతి.. నివాళులుర్పించిన ఉమామహేశ్వర్ నాయుడు..



**కంబదూరు సెప్టెంబర్:4 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త ఎరుకుల ముత్యాలప్ప, అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మదినేని ఉమామహేశ్వర నాయుడు, మృతుని నివాసానికి చేరుకొని ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుద్దిళ్ళ నాగరాజు, జిల్లా రైతు కార్యదర్శి గాజుల రామాంజనేయులు, హరి, రవి, రాజు, శ్రీకాంత్, తదితర వైసిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రాష్ట్ర పోలీస్ క్రీడల్లో బాపట్ల సీఐ సత్తా

**లాన్ టెన్నిస్ సింగిల్స్‌లో ట్రోఫీ కైవసం. అభినందించిన ఎస్పీ ఉమామహేశ్వర్**



**బాపట్ల సెప్టెంబరు 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీసు విధుల్లో నిరంతరం ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సెప్టెంబరు 1 నుంచి 4 వరకు నిర్వహించిన 1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్--2026లో బాపట్ల టౌన్ సీఐ ఆర్. రాంబాబు లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి ట్రోఫీ సాధించడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, పోలీస్ విభాగాలకు చెందిన ఎస్ఐ, ఆర్ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పాల్గొన్న పోటీల్లో 20 మందికి పైగా క్రీడాకారులతో పోటీపడి రాంబాబు విజేతగా నిలవడం బాపట్ల పోలీస్ శాఖకు గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో రాంబాబు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. విజేతగా సాధించిన మెడల్‌తో ఆయనను ఎస్పీ సత్కరించి అభినందించారు. భవిష్యత్‌లో జాతీయస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లోనూ పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విధి నిర్వహణతో పాటు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న సిబ్బందిని ప్రోత్సహిస్తామని తెలిపారు. సీఐ రాంబాబు విజయంపై జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షులు



**తాళ్లపూడి, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాళ్లపూడి మండల బీసీ సెల్ అధ్యక్షులుగా గజ్జరం గ్రామానికి చెందిన పెండెం పోసిబాబు ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పైడిమెట్ట గ్రామానికి చెందిన కొల్లి దుర్గారావు నియమితులైన సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ఇరువురికి అభినందనలు తెలియజేశారు.బీసీ, ఎస్సీ సెల్ అనేవి పార్టీకి రెండు కళ్ళు లాంటివన్నారు. పార్టీలోని అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను కలుపుకుని, సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ మాకు అప్పగించిన ఈ బాధ్యతను ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తామన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని పార్టీ సిద్ధాంతాలను జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లి పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో నిరంతరం శ్రమిస్తామ అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లిన శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ చిక్కాల మహేష్, దొండపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛమైన తాగునీటికి కారంచేడులో మరో ముందడుగు

**సామాజిక నీటి శుద్ధి కేంద్రంతో ప్రజలకు మెరుగైన సేవలు. నాయకుల చొరవకు అభినందనలు**




**కారంచేడు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడంలో కారంచేడు గ్రామం మరో ముందడుగు వేసింది. ప్రజల అవసరాలను గుర్తించి ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి హితేష్ చెంచు రామ్‌లు ప్రారంభించారు.నీరు కేవలం మౌలిక వసతి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశమని గుర్తించి, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా శాశ్వత ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నాయకులు చూపుతున్న చొరవ ప్రశంసనీయం అన్నారు.ఈ నీటి శుద్ధి కేంద్రం అందుబాటులోకి రావడంతో కారంచేడు గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు మరింత సులభంగా లభించనుంది. ముఖ్యంగా సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు ఇది ఉపయోగకరంగా మారనుంది. ప్రజల దైనందిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సదుపాయాలను కల్పించడం ద్వారా అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం, సౌకర్యం, జీవన ప్రమాణాలతో ముడిపడి ఉండాలనే దిశగా ముందుకు సాగుతున్నారని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.కారంచేడు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు నేరుగా ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్న ఎమ్మెల్యేను ఎంపీని మంత్రిని ఈ సందర్భంగా స్థానికులు అభినందించారు. భవిష్యత్తులోనూ గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు.

## తాలాడకు గర్వకారణం..రష్మికకు ఎంబీబీఎస్ సీటు

**- నీట్‌లో 533 మార్కులు**

**- రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన ప్రతిభావంతురాలు**



**సంతకవిటి , ప్రజాజ్యోతి న్యూస్:**సంతకవిటి మండలం తాలాడ గ్రామానికి చెందిన మొకర రష్మిక 2026 నీట్ పరీక్షలో 533 మార్కులు సాధించి రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఉమెన్ కేటగిరీ కింద ఎంబీబీఎస్ సీటు లభించడంతో రష్మిక కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రష్మిక ఒకటి నుంచి పదో తరగతి వరకు భాష్యం పాఠశాలలో విద్యాభ్యాసం చేయగా, ఇంటర్మీడియట్‌ను విశాఖపట్నంలోని నారాయణ కళాశాలలో పూర్తి చేసింది. గత ఏడాది బీడీఎస్‌లో సీటు లభించినప్పటికీ అందులో చేరకుండా లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని, పట్టుదలతో చదివి ఈ ఏడాది నీట్‌లో మంచి మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. రష్మిక కుటుంబ నేపథ్యం వ్యవసాయ ఆధారిత కుటుంబం. తండ్రి రమేష్ ప్రస్తుతం అనకాపల్లిలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి శకుంతల. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన రష్మిక తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో కష్టపడి చదివిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్య వృత్తిలో స్థిరపడి పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని రష్మిక పేర్కొంటోంది.

**ఆడపిల్లల చదువుకు ప్రోత్సాహం ఇవ్వాలి :**

రష్మిక ఎంబీబీఎస్ సీటు సాధించడం తాలాడ గ్రామానికి గర్వకారణమని మాజీ సర్పంచ్ ముగ్గు సరస్వతి,ముగ్గు రామారావు అన్నారు.ఆడపిల్లలకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చదువులో ప్రోత్సాహం అందిస్తే వారు కూడా ఉన్నత స్థాయికి ఎదగగలరని తెలిపారు.రష్మిక సాధించిన విజయం గ్రామంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలను ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## తాడిపూడి, బయ్యవరం గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటుకు స్థల పరిశీలన



**తాళ్లపూడి, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి, బయ్యవరం గ్రామాల పరిధిలో ఉన్న పొలాలను పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశంగా గుర్తించేందుకు కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు ఆర్డీఓ కె ఆనందరావు శుక్రవారం సంయుక్తంగా స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తాడిపూడి, బయ్యవరం గ్రామాల పరిధిలో ఉన్న భూముల్లో పరిశ్రమలు ఏర్పాటైతే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, రైతులకు కూడా మేలుజరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య,తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, అనపర్తి ప్రసాద్, సర్వేయర్,నాయకులు, రైతులు పాల్గొన్నారు

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సీబీ.మంజునాథ్ రెడ్డి



**గుంతకల్లు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** శ్రీ కృష్ణ జన్మష్టమి సందర్భంగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సీబీ. మంజునాథ్ రెడ్డి,కుమార్తె శ్రీ శ్లోకమ్మా, కుమారుడు సూర్య రెడ్డితో కలిసి పూజల్లో పాల్గొన్నరు. వారితో పాటు కసాపురం తిక్కస్వామి, సోమిరెడ్డి, మనోహర్, వినోద్ కుమార్ రెడ్డి, చంద్ర రెడ్డి ,విజయ్, గోపాల్, మధు ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పూజలో పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా తాళ్లపూడి మండలానికి చెందిన ఐదుగురు ఎంపిక




**తాళ్లపూడి, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు తాళ్లపూడి మండలానికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారుఎంపికైన వారిలో - తాళ్లపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు వి.దేవి వరలక్ష్మి,ఎం.పి.ఎస్ పెద్దేవం స్పెషల్ స్కూల్ ఉపాధ్యాయులు కె.ప్రసాద్ రావు, ఎం.పి.పి.ఎస్ గజ్జరం ఉపాధ్యాయురాలు జె.డి.సునీత,జెడ్.హెచ్.ఎస్ వేగేశ్వరపురం ఉపాధ్యాయులు కె.భరత్ రాజు,ఎం.పి.పి.ఎస్ గజ్జరం ఉపాధ్యాయులు జి.సతీష్ ఉన్నారు. వీరందరూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ విశిష్ట సేవలు అందించారు. విధుల పట్ల వారి అంకితభావం, నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మాట్లాడుతూ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఐదుగురు ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలుతెలియజేశారువారి సేవలు ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు

## శ్రీ శ్రీ శ్రీలక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గుంతకల్లు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** కసాపురం లో ని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజ శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రాతకాలం దేవస్థానం నందు మూల విరాట్ల కుస్వామి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు అనంతరం ఉదయం 9:గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ కార్యక్రమం ఉభయ దారులు కర్నూలు వాస్తవ్యులు లావణ్య, తిరుమలేష్ వారి కుటుంబ సభ్యులు కళ్యాణ కార్యక్రమంలో భక్తాలు పాల్గొన్నారు. కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ధర్మకర్త తలారితేజ వారి చేతుల మీదగా శ్రీకృష్ణుల వారికి ప్రత్యేకంగా అభిషేకం తులసి దళార్చనపూజ కార్యక్రమంతో పాటు పల్లకి సేవ ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా జరిపించారు ఆలయ చెకులు చెన్నకేశవ స్వామి రాకేశ్ స్వామివారు అనంతరం ఆలయం ధర్మకర్త తలారితేజ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మదినం పురస్కరించు కొని భక్తాదులందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ ఇదే ఆహ్వానం దేవస్థానం ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో కృష్ణభక్షం లో వచ్చే అష్టమి తిథినాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజు ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని ప్రాముఖ్యత కన్నయ్య లీలలు లోకానికి గురు లోకానికి గీతను బోధించి ప్రతి ఒక్కరికి దారి చూపాడు చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లవాడిగా తన చిలిపి శేషలతో జీవిత పరమార్ధాన్ని వర్ణించాడు పి వెన్నదొంగ మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు అంతేకాదు గోప బాలుడిగా సోదరినిగా అసుర సంహారిగా ధర్మ రక్షకుడుగా ఎన్నో పాత్రలు పోషించాడు కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించిన అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరూ బాగా ఇష్టపడ తారు కృష్ణాష్టమి వస్తుందం టే చాలు దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారు లు కన్నయ్య రూపంలో అలరించి పూజిస్తారు ఈ శ్రావణమాసం మొదలై నప్పటి నుంచి ఈరోజు వరకు ప్రతి స్వాములు జయంతులు ఉత్సవాలు జరుగుచున్నవి చెప్పడానికి సంతోషిస్తూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ఎంతో ప్రాముఖ్య మైన చెందిన భక్తులు ఏ కోరికలు మనసులో అనుకున్న అన్ని కోరికలు తీరుతాయని భక్తులు చెప్పడం చాలా శుభపరినా మంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ ఈ వివిధ కార్యక్రమంలో వందలాది మంది భక్తాదులు వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపకుల కుటుంబ సభ్యులు దేవస్థాన అర్చకులు దేవస్థాన సిబ్బంది అన్నదాన సిబ్బంది భక్తాదులు తదితరులు పాల్గొన్నారు

## గొల్లప్రోలు ఉపాధ్యాయులకు 'జిల్లా ఉత్తమ' అవార్డులు

**-- మల్లవరం ఎస్‌జీటీ కే దొంగయ్య, గొల్లప్రోలు ఎస్‌జీటీ దాసం శ్రీనివాస్ ఎంపిక!**

**నేడు జేఎన్‌టీయూ కాకినాడలో పురస్కారాల ప్రదానం**




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి )** 2026 గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలు మండలానికి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతిష్టాత్మక 'జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ' అవార్డుల కు ఎంపికయ్యారు. మండల పరిధిలోని ఏపీ మల్లవరం ఎంపీపీఎస్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న కె. దొంగయ్య, అలాగే గొల్లప్రోలు నెం.1 ఈబీసీ ఎంపీపీఎస్ పాఠశాల ఎస్‌జీటీ దాసం శ్రీనివాస్ ఈ ఏడాది జిల్లా ఉత్తమ అవార్డులను దక్కించుకున్నారు.విద్యా రంగంలో వారు అందిస్తున్న విశిష్ట సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి వారు చేసిన కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఈ అవార్డు గ్రహీతలు ఇద్దరూ శనివారం నాటి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడలోని జేఎన్‌టీయూ ప్రాంగణంలో నిర్వహించే అధికారిక కార్యక్రమంలో జిల్లా అధికారుల చేతుల మీదుగా ఈ ఉత్తమ అవార్డులను అందుకోనున్నారు. గొల్లప్రోలు మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకేసారి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు దక్కడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ విద్యా రంగానికి వారు చేసిన సేవలు ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు. అవార్డులకు ఎంపికైన కె. దొంగయ్య, దాసం శ్రీనివాస్‌లను మండల విద్యాశాఖ అధికారులు తోటి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిరునవ్వు కోసం చేసిన సేవ.. మానవత్వానికి ముగ్గురి చిరునామా..



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అన్నదమ్ముల మధ్య అనుబంధాలు.. తల్లిదండ్రుల మధ్య ప్రేమలు కరువవుతున్న ఈ రోజుల్లో.. మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు ముగ్గురు యువకులు. రోడ్డుపక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న ఓ గుర్తుతెలియని వ్యక్తిని చేరదీసి.. స్నానం చేయించి.. భోజనం పెట్టి.. ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. వారి సేవాభావం ఇప్పుడు స్థానికంగా అభినందనలు అందుకుంటోంది. అనంతపురం జిల్లా పామిడి తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఓ గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అటుగా వెళ్తున్న ఆరోగ్యశ్రీ బాబు, నాగాసముద్రం అంజి, వెంకటంపల్లి రవీంద్ర నాయక్ అతడిని గమనించారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని చూసి చలించిపోయిన వారు.. ముందుగా అతనికి స్నానం చేయించారు. ఆకలితో ఉన్న వ్యక్తికి భోజనం పెట్టారు. అనంతరం గాయాలతో బాధపడుతున్న అతడిని పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందేలా చేశారు. ప్రస్తుతం సమాజంలో మానవ సంబంధాలు దూరమవుతున్న తరుణంలో.. ఎలాంటి పరిచయం లేని ఓ వ్యక్తిని సొంత మనిషిలా భావించి సేవ చేయడం పలువురిని కదిలించింది. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటి చెప్పారు ఈ ముగ్గురు. చికిత్స అనంతరం ఆ వ్యక్తి ముఖంలో కనిపించిన చిరునవ్వును చూసి ఎంతో సంతోషంగా అనిపించిందని వారు తెలిపారు. మనిషికి మనిషే తోడు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే అసలైన మానవత్వం అంటూ పలువురు వారి సేవాభావాన్ని అభినందిస్తున్నారు. ఈ ఘటన ద్వారా.. ప్రేమ, ఆప్యాయతలు తగ్గుతున్న ఈ రోజుల్లో కూడా మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారు ఈ ముగ్గురు యువకులు.

# ఆడపడుచులపై అనుబంధాన్ని చాటుకున్న పవన్ కళ్యాణ్.. పిఠాపురంలో వరలక్ష్మీ వ్రత మహోత్సవం!





**అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణతో పూజలు ప్రారంభం..**

**భక్తిశ్రద్ధలతో పాల్గొని మొక్కులు తీర్చుకున్న నియోజకవర్గ మహిళలు.**

**భక్తుల సౌకర్యార్థం పకడ్బందీ ఏర్పాట్లు**

**పిఠాపురం (ప్రజా జ్యోతి)** పిఠాపురం ప్రజలతో, ముఖ్యంగా నియోజక వర్గంలోని ఆడపడుచులతో తనకున్న అనుబంధాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి చాటి చెప్పారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా నియోజకవర్గంలోని దాదాపు 10 వేల మంది ఆడపడుచులకు చీరలు, పసుపు, కుంకుమలను శ్రావణ మాస కానుకగా అందించారు. పిఠాపురంలోని ప్రముఖ శక్తి పీఠమైన పురుహూతిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆడపడుచుల కోసం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. వ్రతానికి అవసరమైన పూజా సామగ్రిని ఉచితంగా అందించడంతో పాటు, వేద పండితుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేలాది మంది మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని అమ్మవారిని పూజించారు.

**భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాచరణ**

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని కుక్కుటేశ్వర స్వామి, పురూహూతిక అమ్మవారి దివ్యక్షేత్రంలో వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో వ్రత పూజల్లో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వరలక్ష్మీ దేవిని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం గణపతి పూజ, కలశ పూజతో పాటు అమ్మవారికి అష్టోత్తర శతనామావళి, వరలక్ష్మీ స్తోత్రాలు, షోడశోపచార పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వరలక్ష్మీ వ్రత మహిమను వివరిస్తూ వ్రతకథను భక్తులకు వినిపించారు. నాలుగు విడతలుగా జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రత పూజల్లో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు, ఆలయ మరియు మున్సిపల్ సిబ్బంది, జనసేన పార్టీ వాలంటీర్లు, సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. అత్యవసరసలు మహిళలతో వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహింపజేశారు. ఏటా జరిగే విధంగానే సంప్రదాయాన్ని గౌరవిస్తూ సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరించిన ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ పసుపు, కుంకుమ, చీరలను కానుకగా పంపించారు. గొల్లప్రోలు జనసేన ఆధ్వర్యంలో కూడా పాసుల పంపిణీ గత మూడేళ్లుగా సాగుతున్న ఈ సాంప్రదాయంలో భాగంగా, గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు నేతృత్వంలో గురువారం వార్డ్ ఇన్చార్జిలు ద్వారా మహిళలకు విలువైన పూజా పాసులను అందజేశారు.ఈ కానుకలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ , పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి , పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిశోర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు , బస చిట్టిబాబు, బస రాజ, పేకేటి సుబ్రహ్మణ్యం , జనసైనికులు, వీరమహిళలు పర్యవేక్షించారు.

# జనసేన ముసుగులో విభేదాలు సృష్టిస్తే సహించేది లేదు-పోలం చిన్నా

**--జనసేన ముసుగులో వైసీపీ నేతల రాజకీయాలు సాగవు కూటమి నేతల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలి**

**--అభివృద్ధి జరుగుతుంటే వివాదాలు సృష్టించడం తగదు వాస్తవాలు పరిశీలించే మీడియా ప్రతినిధులు వార్తలు ప్రచురించాలి-పోలం చిన్నా**



**శంఖవరం, సెప్టెంబర్ 4 (,ప్రజాజ్యోతి న్యూస్)** కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు వైసీపీ నాయకులు జనసేన ముసుగులో కూటమి పార్టీల నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండపం టీడీపీ నేత పోలం చిన్న ఆరోపించారు.ఇలాంటి రాజకీయాలు మండపం గ్రామంలో చెల్లవని హెచ్చరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా కొందరు వ్యక్తులు వివాదానికి తెరతీసి టీడీపీ నాయకుడిపై దాడికి పాల్పడ్డారని,ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడి కాలు విరిగినట్లు పోలం చిన్నా పేర్కొన్నారు.ఈ ఘటనపై ఇప్పటికే అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనను టీడీపీ,జనసేన మధ్య విభేదాలుగా చిత్రీకరించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.జనసేన నాయకులుగా చెప్పుకుంటున్న వారు ఎవరి సమక్షంలో పార్టీలో చేరారో వెల్లడించాలని డిమాండ్ చేశారు.గతంలో ఆయా వ్యక్తులు ఏ రాజకీయ పార్టీకి పనిచేశారు,ఎన్నికల సమయంలో ఎవరికి మద్దతుగా వ్యవహరించారు,కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారా అనే అంశాలను పరిశీలించిన తర్వాతే వార్తలను ప్రచురించాలని మీడియా ప్రతినిధులను కోరారు.జనసేన ముసుగులో వచ్చి కూటమి పార్టీల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పోలం చిన్నా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాయకత్వంలో మండపం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు.గ్రామంలో అభివృద్ధి జరుగుతున్న సమయంలో అనవసర వివాదాలు సృష్టించడం తగదని హితవు పలికారు. వాస్తవాలను పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రజలకు సరైన సమాచారం అందించాలని మీడియా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గవరసాన సేవలు చిరస్మరణీయం జయంతి సభలో ప్రముఖుల నివాళులు



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** విద్య, వైద్య రంగాలకు ప్రవాస భారతీయులు, ప్రముఖ క్యాన్సర్ పరిశోధకులు డాక్టర్ గవరసాన సత్యనారాయణ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. శుక్రవారం గొల్లప్రోలు లోని స్వామి వివేకానంద జ్ఞాన మందిరంలో, 'స్వచ్ఛ గొల్లప్రోలు' సంస్థ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గవరసాన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సభలో ప్రసంగించిన పలువురు డాక్టర్ గవరసాన సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. కేవలం వైద్య రంగంలోనే కాకుండా, విద్యారంగంలోనూ ఆయన చెరపలేని ముద్ర వేశారని తెలిపారు. స్థానికంగా ఒక పాఠశాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడంతో పాటు, మరో పాఠశాల ప్రగతికి ఆర్థికంగా అండగా నిలిచారని గుర్తుచేశారు. వైద్యుడిగా, పరిశోధకుడిగా ఉంటూనే రైతు సమస్యల పరిష్కారం కోసం కూడా ఆయన నిరంతరం పాటుపడ్డారని డాక్టర్ గవరసాన సేవలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ ఘన నివాళి కార్యక్రమంలో స్వామి వివేకానంద జ్ఞాన మందిరం వ్యవస్థాపకులు పడాల కన్నారావు, మాజీ ఎంపీపీ వర్ధనపు వీర్రాజు, ప్రముఖ యోగా గురువు డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావు, 'స్వచ్ఛ గొల్లప్రోలు' కన్వీనర్ కొసిరెడ్డి రాజా పాల్గొన్నారు. అలాగే సంస్థ సభ్యులు కొమ్ము సత్యనారాయణ, చోడపునీడి పుల్లపరాజు, కర్రి కొండలరావు, పడాల బాలరాజు, కంకటాల వాసు, గుదే నాగు, బోడకుర్తి మహేష్, పెదిరెడ్ల వెంకట్రాజు, చేదులూరి సత్యనారాయణ, మైనం రాజశేఖర్, మరియు 'గొల్లప్రోలు చరితామృతం' గ్రంథ రచయిత బొజ్జ ప్రసాద్ తదితరులు పాల్గొని డాక్టర్ గవరసానకు నివాళులు అర్పించారు.

# శ్రీ కృష్ణుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

-ఎన్ఆర్ఐ శశి యాదవ్ భారీ ర్యాలీతో పలు గ్రామాల్లో పర్యటన..

--కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో శ్రీకృష్ణ ఆలయాల సందర్శన

--పూలవర్షంతో ఘన స్వాగతం ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో విజేతలకు బహుమతుల అందజేత

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శ్రీకృష్ణుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఎన్ఆర్ఐ శశి యాదవ్ ఆకాంక్షించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కొలువుదీరిన శ్రీకృష్ణ ఆలయాలను ఎన్ఆర్ఐ శశి యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధర్మవరం,పేరవరం, ఏలేశ్వరం పెద శంకర్లపూడి, రౌతుపాలెం, గజ్జెనపూడి, పోతులూరు, వాకపల్లి, శంఖవరం, కత్తిపూడి తదితర గ్రామాల్లోని శ్రీకృష్ణ ఆలయాలను దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. శశి యాదవ్ పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల్లో భక్తులు, యువత, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. భారీగా కార్లు,ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించగా,పలు గ్రామాల్లో పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది.ఆయా గ్రామాల్లోని శ్రీకృష్ణ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన శశి యాదవ్..ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో విజేతలకు అందించేందుకు బహుమతులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని శశి యాదవ్ పేర్కొన్నారు.శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## ధర్మ రక్షణకే శ్రీకృష్ణావతారం: బీసీవై పార్టీ ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గంలో వేడుకలు అంబరాన్నంటాయి. భారత్ చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్ వివిధ మండలాల్లో పర్యటించి కృష్ణాష్టమి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి మండలాల పరిధిలోని రౌతుపాలెం, లింగంపర్తి, ఏలేశ్వరం, రౌతులపూడి, బంగారి పేట, గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, మంగళ హారతులు అర్పించారు. అనంతరం గొంప శివకుమార్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా కృష్ణాష్టమి పండుగ నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అధర్మాన్ని అణచివేసి ధర్మాన్ని పరిరక్షించేందుకు శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారని గుర్తుచేశారు. ఆ వాసుదేవుని దివ్య ఆశీస్సులతో నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ స్థానిక నాయకులు, దేవర శ్రీను, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

-ఎమ్మెల్యే సత్యప్రభ

--ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ..

--పలువురి సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశించారు.పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయం వద్ద శుక్రవారం జగ్గంపేట డీఈఈ వీరభద్రరావు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.విద్యుత్ సరఫరా, విద్యుత్ లైన్లు,ట్రాన్స్‌ఫార్మర్లు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు విద్యుత్ సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.బాధితుల సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని,సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అధిక శాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు.తక్షణ పరిష్కారం సాధ్యం కాని సమస్యలను ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు.

# కోదండ రామాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు
- భక్తుల స్వహస్తాలతో స్వామివారికి పంచామృతాభిషేకం

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రం లోని మార్కెట్ ఆవరణలో వెలసియున్న శ్రీ ప్రముఖ ప్రసిద్ధ దేవాలయం కోదండ రామాలయంలో శ్రావణ శుక్రవారం, అష్టమి తిథి, రోహిణి నక్షత్రం కలసి వచ్చిన సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాధ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా స్వామివారికి బేడా సేవ నిర్వహించి, అనంతరం భక్తుల స్వహస్తాలతో పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం శ్రీకృష్ణుడిని వివిధ పుష్పాలతో అత్యంత సుందరంగా ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.అదేవిధంగా శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.



మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సేవల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

## తూరంగిలో 'రాయలసీమ రుచులు రెస్టారెంట్ ప్రారంభం



**కాకినాడ రూరల్: (ప్రజా జ్యోతి)** కాకినాడ రూరల్ మండలం తూరంగి సమీపంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద రాంబాబు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 'రాయలసీమ రుచులు' రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ రెస్టారెంట్ నిర్వాహకులు రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ రెస్టారెంట్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు మురళి, బిరుద భాస్కర్ తమ్మయ్య, పితాని గణ శివ తేజ, వల్లూరి రాజా, గంటా నాని బాబు, అద్దంకి వీరబాబు, ఆకుల మణి కుమార్, గరగ రామ్ లక్ష్మణ్, జక్కి అప్పన్న, మిరపల సూర్య ప్రకాష్, సాంబ, వాసంశెట్టి త్రిమూర్తులు, పబ్బినీడి లోవ రాజు, శాండి, కనకాల లోవ కుమార్, తాళ్ళపు రమేష్, చోడిశెట్టి గంగాధర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులు, నాయకులు, స్థానికులు హాజరై రాంబాబుకు అభినందనలు తెలిపారు.

## ఏకేఎంఎస్ రాష్ట్ర 9వ మహాసభల గోడపత్రాలు విడుదల



**గుంతకల్లు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏకేఎంఎస్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం గుత్తి పట్టణంలో గోడ పత్రాలను అఖిల భారత రైతుల సంఘం అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామాంజనేయులు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.మోహన్ నాయక్, ధనుంజయ, సులోచన, అంజనమ్మ, మహాలక్ష్మి, నాగభూషణ, భాగ్యలక్ష్మి, సుగుణ, సుబ్బమ్మ, నజీర్, అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విశేష పుష్పాలంకరణతో కళ్యాణ మహోత్సవం.



**ముత్తుకూరు, సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి)** విశేష పుష్పాలంకరణతో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆలయ అధికారులు శుక్రవారం రాత్రి కృష్ణపట్నం కేంద్రంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించారు. కృష్ణాష్టమి మహోత్సవంలో భాగంగా స్వామివారి కల్యాణం జరిపించారు. ఆలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి గిరి కృష్ణ తోపాటు చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ధర్మకర్త మండలి బృందం పాలొ్గని కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు పర్యవేక్షణ చేయడం జరిగింది. శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చైర్మన్ దంపతులు పూజా కార్యక్రమాలు చేశారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాల మధ్య స్వామి వారి కళ్యాణం సాగింది. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ జరిగింది. అదేవిధంగా స్వామి వారి గ్రామోత్సవాన్ని ఘనంగా చేశారు. భక్తులకు వివిధ రకాల ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పగడాల సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కౌతాళం ఎంపీపీ కన్నడ పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయుడిగా కే.మహాదేవ



**కౌతాళం,సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** కౌతాళం ఎంపీపీ కన్నడ పాఠశాల నుండి కే.మహాదేవ ఎస్జిటి (కన్నడ) ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈయనకు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందున జిల్లా విద్యశాఖ అధికారులుచె అవార్డు ఇవ్వడం జరుగుతుంది.ఈయన కృత్య మరియు అభినయం ద్వారా విషయాన్ని పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధిస్తున్నందుకు దాన్ని గుర్తించి విద్యాశాఖ అధికారులు జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ఇవ్వడం జరిగింది. ఇలాంటి మారుమూలు మండలానికి రావడం చాలా ఆనందంగా ఉందని ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇలాంటి ఉపాధ్యాయులు మన మండలంలో ఉన్నందుకు మండల విద్యాధికారిణి శోభారాణికి మరియు రామాంజనేయులుకు మండల నాయకులు, అధికారులు,ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రతపై ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేక దృష్టి

## ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్‌లో 501 చలానాలు

## రూ.3.33 లక్షల జరిమానా



**గుంటూరు సెప్టెంబరు 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రోడ్డు ప్రమాదాల నియంత్రణపై గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ ఆదేశాలతో గురువారం జిల్లావ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగిన తనిఖీల్లో 501 చలానాలు నమోదు చేసి రూ.3,33,360 జరిమానా విధించారు.జిల్లాలో ప్రమాదాలకు అవకాశం ఉన్న 5 బ్లాక్ స్పాట్లు, 13 హైవే ఎంట్రీ,ఎగ్జిట్ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని పోలీసులు తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ నిబంధనల ఉల్లంఘనలపై 120 కేసులు, ప్రమాదకర డ్రైవింగ్‌పై 37, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన వారిపై 16, ట్రిపుల్ రైడింగ్‌పై 12 కేసులు నమోదయ్యాయి. రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌పై 8, మైనర్ డ్రైవింగ్‌పై 12 కేసులతో పాటు ఇతర ఉల్లంఘనలపై 314 కేసులు నమోదు చేశారు.కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా వాహనదారుల్లో బాధ్యత పెంచేలా పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చింది. జిల్లాలోని 18 ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్డు భద్రత కార్యక్రమాల ద్వారా 805 మందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఇందులో 250 మంది డ్రైవర్లు, 300 మంది విద్యార్థులు, 255 మంది సాధారణ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి లేదా నిద్రమత్తులో వాహనాలు నడపవద్దని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్‌ఫోన్ వినియోగం ప్రమాదాలకు కారణమవుతుందని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.

# కాటి కాపర్లకు పింఛన్లు, నాలుగో తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని కెవిపిఎస్




**గుంతకల్లు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** స్మశానంలో గుంతలు తీసి పూడ్చి కాల్చే కాటి కాపర్లకు పింఛన్లు, నాలుగో తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని రాష్ట్ర కాటికాపర్ల సంఘం నాయకులు జగ్గిల్ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుంతకల్లు పట్టణం సంతోష్ నగర్ వద్ద కెవిపిఎస్ నాయకులు రాము నాయక్ అధ్యక్షతన కాటికాపర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కాటికాపర్ల సంఘం నాయకులు జగ్గిల్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో, గ్రామాలలో స్మశానలో పనిచేస్తున్న కాటికపరులని పనులను గుర్తించి అధికారులు పెన్షన్స్ ఇవ్వాలని మన సమాజంలో మనిషి చనిపోతే ఆ మనిషిని స్మశానంలో గుంతలు తీసే పూడ్చడము లేదా కట్టెలు పేర్చి కాల్చడం చేసే వృత్తిని తరతరాలుగా నిర్వహిస్తు నేటికీ స్మశానంలో గుంతలు తీస్తూ కూర్చి కాల్చే కాటికాపరులా జీవితాల్లో చాలా దుర్భరయంగా దీనాతి దీన స్థితిలో ఉండడం జరుగుతోంది. నేటికీ స్మశానంలో గుంతలు తీస్తూ పూడుస్తూ కాటికా పురులను ప్రభుత్వం వారిని ఒక వృత్తిగా గుర్తించడం లేదు. స్మశానమే రోజు వారికి తిండి పెట్టే స్థలం. వారికి ఎటువంటి భద్రత లేదు, ఎటువంటి బ్రతుకు లేదు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ప్రజలకు స్మశాన స్థలాలు లేక స్మశానాలు ఉన్నా చాలీచాలని స్థలంతో ఉన్న స్మశానాల్లో ముందు గానే వేరొకరి నీ పూడ్చి స్థలంలోనే మళ్లీ తవ్వి అక్కడున్న శవన్ని పూర్తిగా కుళ్ళిపోక మునుపే ఆ శవాన్ని చేతులతో తీసివేసి మరొక శవాన్ని అక్కడ పెట్టాల్సిన పరిస్థితి అలా స్మశానాల్లో పనిచేస్తూ కుళ్లిపోయిన శవాలని గుంతల్లో ముట్టుకొని ఆ మట్టిని రకరకాల రోగాలతో కాటికాపర్లు చనిపోతు న్నారు. వారికి ఎలాంటి హక్కులు లేవు ఇప్పటికైనా వారి బ్రతుకు సమస్యను అర్థం చేసుకొని ప్రభుత్వం వారికి ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు స్మశానంలో వృత్తి చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి నాలుగవ తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలి, వయసు70 ఏళ్ళ నిండిన వాళ్లందరికీ ఎనిమిది వేలు పెన్షన్లు ఇవ్వాలి, వృత్తిప రకరాలైన గడ్డపార రెండు చలికలు రెండు గంపలు రెండు చిలుకలు రెండు గంపలు బ్లౌజు బూట్లు డ్రెస్ ఇవ్వాలి, భయంకరమైన వ్యాధులు ప్రబలేస్ మిషన్ లో పనిచేసే వృత్తిదారులంద రికీ ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి, స్మశాన స్థలాలు కబ్జా గురికాకుండా ఆక్రమణ నుండి కాపాడాలి, గ్రామాల లో మూడు సెంట్లు పట్నంలో రెండు సెంట్లు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలి, జీవో నెంబర్ 1235. ప్రకారం ప్రతి దళిత పేటకు రెండు ఎకరాల స్మశాన స్థలం కేటాయించాలి, స్మశానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ఒక బోరు వేసి స్మశానంలో షెడ్డు నిర్మించి ఇవ్వాలి డిమాండ్ ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా కమిటీ నాయకులు సూరి, రామాంజి, కాటికాపర్లు ఓబన్న, కంబన్న, రమేష్, మల్లికార్జున, రాఘవ, సిద్ధార్థ, రమణయ్య, లక్ష్మన్న పాల్గొనడం జరిగింది.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి.



**రామాపురం సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** కర్నూలు-చిత్తూరు40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిత్తూరు గ్రామం కొండవాండ్లపల్లి బస్ స్టాప్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో హసనపురం చిన్నప్ప (47) గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం హసన పురం పంచాయతీ కొండవాండ్ల పల్లెకు చెందిన హసనపురం చిన్నప్ప రాయచోటి నుంచి కొండవాండ్లపల్లి బస్టాప్ వద్ద బస్సు దిగి రోడ్డు దాటుతూ ఉండగా గుర్తుతెలియని వాహనము ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. శవపరీక్షకై లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య. ఇద్దరు ఆడపిల్లలు. ఉన్నారు. శివ పరీక్ష అనంతరం బంధువులు అప్పగించి ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

## రేపటి 'ప్రజా చేరువ' కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గంలో రేపు నిర్వహించనున్న 'ప్రజా చేరువ' కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌లో కార్యక్రమాల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. మంత్రి గారితో పాటు ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి స్టేట్ గెస్ట్ హౌస్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణ, అతిథుల రాక, ప్రజలు మరియు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రేపటి 'ప్రజా చేరువ' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

-సీఐ బి తిరుపతిరావు

--చట్టాలపై అవగాహనతోనే బాలల భద్రత సాధ్యం:ఎస్సై జి సతీష్ కుమార్

--సత్యశ్రీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులు,తల్లిదండ్రులకు అవగాహన



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి సత్యశ్రీ ప్రైమరీ స్కూల్లో సైబర్ నేరాలు,బాలల రక్షణ చట్టాలు,పోక్సో చట్టాలపై విద్యార్థులు,తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ బి తిరుపతిరావు,కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ హాజరై విద్యార్థులు,తల్లిదండ్రులకు పలు చట్టాలు, రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు. ఓటీపీ,పాస్‌వర్డ్ లు వ్యక్తిగత సమాచా రాన్ని ఇతరులతో పంచుకోకూడ దని వివరించారు. అలాగే బాలలపై జరిగే వేధింపులు, లైంగిక దాడుల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం,బాలల హక్కులు, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ కు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ యల్లపు నరసారావు,అధ్యాపక బృందం,సుమారు 300 మంది తల్లిదండ్రులు,400 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామిని దర్శించుకున్న జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి





**కౌతాళం, సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** శుక్రవారం రోజున శుక్రవారం శ్రావణ మాసం సదర్భంగా ఉరుకుంద శ్రీ ఈరన్న స్వామివారిని జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వై. ప్రదీప్ రెడ్డికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. విశేష పూజలు స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించి శాలువాతో సత్కరించారు. ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని వై.ప్రదీప్ రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాలలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రామాపురం సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** గ్రామాలలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రధాని చేయిస్తుందనీ రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బండపల్లి పంచాయతీ వెంక రెడ్డిగారిపల్లి లో వెలసి భైరవేశ్వర స్వామి ఆలయం నికి రూ.26 లక్షల రూపాయల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని, గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి. మండల శాఖ అధ్యక్షుడు గాలివీడు సురేందర్ రెడ్డి. మండల క్లస్టర్ ఇంచార్జి వినోద్ కుమార్ రెడ్డి. స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు. మహిళలు ప్రజలు. మరియు అధికారులు పాల్గొన్నారు

## వేలేరుపాడులో మండల అధ్యక్షుల పుట్టినరోజు వేడుకలు



**వేలేరుపాడు : 04 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ ( శివరామ్ )** తెలుగుదేశం మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ పుట్టినరోజు అంగరంగ వైభవంగ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగాయి, ముందుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యి అశోక్ కి శుభాకాంక్షలు తెలియజేసారు, అనంతరం అభిమానుల మధ్యన కేక్ కట్ చేసారు, బాణా సంచా పేల్చి కోలాహాలంగా వేడుకలు నిర్వహించారు, కమ్మరిగూడెం లో చాపర్ల శ్రీనివాస్, విజయ్, శంకర్ ఆధ్వర్యంలో అశోక్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమ్మరిగూడెం గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు, టీడీపీ నాయకులు పసుపులేటి లక్ష్మయ్య, శ్రీను, హరిబాబు, కోటిపల్లి ముత్యాలరావు, రామకృష్ణ,సత్యనారాయణ, సలీమ్, అంజిబాబు, శ్రీరాములు, రాధాకృష్ణ, మంగయ్య, జేమ్స్ కళ్యాణ్, జగన్, వరప్రసాద్,పోషి, జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, శివరామ్, భాను, వంశీ, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కంచి కామాక్షి ఆలయంలో శ్రావణ మాస పూజలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఏకాంబరేశ్వరుల ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా విశేషంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గన్నవరపు నాగేశ్వర శర్మ అమ్మవారికి వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చే కుంకుమ పూజలు చేశారు. ఓం శ్రీ మాత్రే నమః అనే అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం వెల్లువెరిసింది.

## వీఆర్ గూడెంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

– యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణుడు ఉట్టి కొట్టే కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం వీఆర్ గూడెం యాదవ కాలనీలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణుడు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షుడు సువ్వారి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, పెద్దలు, చిన్నలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, యువత ఉట్టి కొట్టేందుకు పోటీపడటంతో కార్యక్రమం సందడిగా సాగింది. అనంతరం పాల్గొన్న వారికి ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని యాదవ సంఘం అధ్యక్షుడు సువ్వారి మధు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, సభ్యులు, చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి మరియు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం




**రామాపురం సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన రామాపురం లో వెలసిన హరిహరాలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి మరియు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు వీరారెడ్డి మాట్లాడుతూ అధర్మంపై ధర్మం అన్యాయంపై న్యాయం అహంకారం పై సత్యం విజయం సాదిస్తాయని అన్నారు. కర్మ న్యేవాదికారస్తే మా కారిస్తే మా పలేశు కాదచన అంటూ భగవద్గీత ద్వారా మానవాళికి కర్తవ్యబోధ చేసిన శ్రీకృష్ణుని తత్వం ప్రతి ఒక్కరికి నిత్యజీవితంలో మార్గదర్శకాలుగా నిలవాలనీ ప్రపంచానికి సాటి చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదినంమే శ్రీకృష్ణాష్టమి అని తెలిపారు. ఈ కార్యక్రమంలోలక్కీరెడ్డి పల్లె ప్రకండ అధ్యక్షులు ఆ. ప్రసాద్ రెడ్డి, దొర,భాస్కర్ రెడ్డి సుబ్బరాయుడు రెడ్డయ్య పూజారి రాజు లక్ష్మీరాజు మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆలమూరు మండలం నుండి 4 గురు ఎంపిక













వీరికి ఏ.పీ.టీ.ఎఫ్ నాయకులు అభినందనలు.

**ఆలమూరు సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆలమూరు మండలం నుండి 4 గురు ఎంపిక.ఎన్నికైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాయ శ్రీనివాస్- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెముడులంక, వరిగొండ మాధవి- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంధిపూడి,సిహెచ్. కామేశ్వరరావు -మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెముడులంక,వాస దుర్గాప్రసాద్ -మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలూరు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసిన బొబ్బ రామయ్య చౌదరి ఏ.పీ.టీ.ఎఫ్ జిల్లా సహాధ్యక్షులు,అద్దరి శ్రీనివాసరావు అధ్యక్షులు ఏ.పీ.టీ.ఎఫ్ ఆలమూరు, ఎన్.వి. ఎస్.ఎన్ మూర్తి ప్రధాన కార్యదర్శి ఏ.పి.టి.ఎఫ్ ఆలమూరు.

# కృష్ణాష్టమి వేడుకలకు హాజరైన మాజీ ఎంపీ తలారి రంగయ్య





**కంబదూరు సెప్టెంబర్:4(ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని పాళ్లూరు గ్రామంలో శుక్రవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకలకు ఆ గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, పీఏసీ సభ్యులు ,కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ రంగయ్య కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు శ్రీకృష్ణుని దర్శనం అనంతరం తలారి రంగయ్య కు తీర్థప్రసాదాలు అందజేసిన గ్రామస్తులు. అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ (కృష్ణాష్టమి) అనేది హిందూ పండుగలో అత్యంత విశిష్టమైనది. ద్వాపర యుగంలో శ్రావణమాసం, కృష్ణపక్షం, అష్టమి తిథినాడు, రోహిణి నక్షత్రంలో మహావిష్ణువు ఎనిమిదవ అవతారంగా శ్రీకృష్ణుడు జన్మించిన రోజును మనం కృష్ణాష్టమి లేదా గోకులాష్టమిగా జరుపుకుంటామని, శ్రీకృష్ణుడు అర్ధరాత్రి వేళ జన్మించడం వల్ల, చాలామంది భక్తులు రాత్రి 12 గంటల వరకు ఉపవాసం ఉండి, కృష్ణ జనన సమయాన ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తారని గ్రామస్తులకు కృష్ణాష్టమి ప్రత్యేకతను వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు ములకనూరు తిమ్మిరాయుడు, దొడగట్ట నారాయణ, జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, కంబదూరు మండల వైస్ ఎంపీపీ తిమ్మారెడ్డి,కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, బ్రహ్మసముద్రం కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, తాలూకా వికలాంగుల విభాగం అధ్యక్షుడు పాతలింగ, రాజు నాయక్, స్థానికులు పాల్గొన్నారు

# మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. సి ఐ గోపాలకృష్ణ



**చింతూరు సెప్టెంబర్ 4 ప్రజాజ్యోతి** మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చింతూరు సిఐ గోపాలకృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ కన్నప్ప రాజు సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఏడుగురాళ్లపల్లి గ్రామం లోని సంత మార్కెట్లో శుక్రవారం మహిళల భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏ ఎస్ పి బోడ్డు హేమంత్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన తమ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మొబైల్ వాడకం పెరిగిన కొద్ది మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళలను, విద్యార్థినులను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ కొంతమంది మోసగాళ్లు మొబైల్ ద్వారా మహిళలను ట్రాప్ చేసి మోసగిస్తారని మొబైల్ తో అప్రమత్తంగా ఉండాలని అలాంటివారు ఎవరైనా మహిళలను అల్లరి పెడితే తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. .మొబైల్ వాడకం పెరుగడం వల్ల మోసాలు కూడా అంతే స్థాయి లో పెరుగు తున్నాయన్నారు.మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉండవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగే యువతను ఉద్దేశించి చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చోని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాలబాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి ఐ గోపాలకృష్ణ,మహిళా పోలీస్ స్టేషన్ సి ఐ కన్నపరాజు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం.....





**చాగలమర్రి సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణంలోని శివరామానంద ఆశ్రమంలోని శ్రీ కృష్ణుడి ఆలయంలో హిందు ఐక్య సంఘం,ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తి,శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నమయ్య సంకీర్తన తత్వవిచారణ పరిషత్ జాతీయ అధ్యక్షులు డా:.దైవజ్ఞ శ్రీనివాసమూర్తి తన ప్రవచనాలతో భక్తులను మంత్రముగ్ధులను చేసారు. ఈ సందర్భంగా భారతి విద్యామందిరం విద్యార్థుల కృష్ణుడి,గోపికల వేషధారణతో కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం వెంట నంద్యాల బృందం చేసిన కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే కృష్ణుడి, గోపికల వేషాధారణతో కోలాటంతో అకట్టుకున్న బారతి విద్యామందిరం విద్యార్థులకు పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రా రెడ్డి,మద్దూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బొడ్డు రవీంద్రారెడ్డి బహుమతులను అందజేసారు.

## ఇంటింటికి టిడిపి.....



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న టిడిపి నాయకులు .......

**చాగలమర్రి , సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణం 3వ వార్డులో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టిడిపి నాయకులు శుక్రవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఈ సందర్భంగా 212 బూతు ఇన్చార్జ్,టిడిపి నాయకులు ఆవుల ప్రతాప్ ఇంటింటికీ వెళ్లి.. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద నరసింహారెడ్డి, చిన్న నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత విఆర్ఓ మృతికి ఎమ్మెల్యే సంతాపం........

విశ్రాంత విఆర్ఓ బాలిరెడ్డి(ఫైల్‌పోటో).......



**చాగలమర్రి , సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండలంలోని చింతలచెరువు గ్రామంలోని విశ్రాంత గ్రామ రెవెన్యూ అధికారి,భూమా కుటుంబ శ్రేయోభిలాషి పసుపల బాలిరెడ్డి (86) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గ్రామానికి మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, హరిచంద్రారెడ్డి,కేశాల్‌రెడ్డి, నారాయణరెడ్డి,గురుశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైసీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కంబదూరు సెప్టెంబర్:4(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని వైసీ పల్లి గ్రామంలో వైసిపి కార్యకర్తల కుటుంబాలను శుక్రవారం పరామర్శించిన మాజీ ఎంపీ, పిఏసి సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ రంగయ్య ,ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన కురువ ప్రభాకర్ కుటుంబాన్ని ఓదార్చి ఆ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి అధైర్య పడకండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్త వెంకట్రాముడు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎర్రమల్లేపల్లి గ్రామం లో అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి కార్యకర్త గొల్ల ఎర్ర స్వామిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొత్త మిద్దెల గ్రామంలో వైసీపీ కార్యకర్త శివ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని అతనిని ఓదార్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు స్థానిక పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 5న రాయచోటిలో 'ప్రజా చేరువ' కార్యక్రమం

అభివృద్ధి పనులపై ముగ్గురు మంత్రుల సమీక్ష

ప్రజాప్రతినిధులు, కూటమి శ్రేణులతో సమావేశం




**రాయచోటి, సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గంలో శనివారం 'ప్రజా చేరువ' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు--భవనాలు, పెట్టుబడులు--మౌలిక వసతుల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర రవాణా, యువజన--క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొననున్నారు.ఈ సందర్భంగా రోడ్లు--భవనాలు, విద్యుత్, రవాణా శాఖలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రులు సమీక్షించనున్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించే అంశాలపై చర్చించనున్నారు. అలాగే మీడియా ప్రతినిధులతో మంత్రులు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్నారు.కార్యక్రమం షెడ్యూల్ ఉదయం 10:00 గంటల నుంచి 11:00 గంటల వరకు రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం.ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకురాయచోటి రాష్ట్ర అతిథి గృహంలో రోడ్లు--భవనాలు, విద్యుత్, రవాణా శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం.మధ్యాహ్నం 1:15 గంటల నుంచి 2:00 గంటల వరకు రాయచోటి రాష్ట్ర అతిథి గృహంలో మధ్యాహ్న భోజనం, విశ్రాంతి.మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 4:15 గంటల వరకురాయచోటి రాష్ట్ర అతిథి గృహంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం, అనంతరం మీడియా సమావేశం.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.



## సంక్రాంతి రేసులో 'కాకా'.. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్!


లటాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి రికార్డులను తిరగరాసేందుకు మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) మరో అడుగు ముందుకు వేస్తున్నారు. వీరిద్దరి కలయికలో ఇప్పటికే వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య' సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమాకు సంబంధించిన కీలకమైన షూటింగ్ అప్‌డేట్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన తదుపరి కీలక షెడ్యూల్ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ తాజా షెడ్యూల్‌లో సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి దర్శకుడు బాబీ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు మరియు షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్న మేకర్స్, ఈ సినిమాను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కొత్త లుక్‌లో కనిపించబోతున్న ఈ చిత్రంలో ఆయనతో పాటు నటి అనస్వర రాజన్, నివేతా పేతురాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## సూర్య 50వ సినిమా అదేనా..

### 'రోలెక్స్'పై హీరో క్లారిటీ, లోకేష్ కనగరాజ్ చేతికి కీలక బాధ్యత!

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆయన.. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి సినిమాలతో సక్సెస్ అందుకున్న సూర్య.. తన నెక్స్ట్ సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీటన్నింటికంటే ఇప్పుడు సినీ అభిమానుల దృష్టి సూర్య కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపైనే ఉంది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'విక్రమ్' సినిమాలో పరిచయం చేసిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోలెక్స్‌ను హీరోగా పెట్టి ఓ పూర్తి స్థాయి సినిమా తెరకెక్కనుందనే ప్రచారం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సూర్య స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కమల్ హాసన్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్' సినిమాలో సూర్య కొద్దిసేపు మాత్రమే కనిపించారు. అయితే చివర్లో డ్రగ్ లార్డ్ రోలెక్స్‌గా ఆయన ఇచ్చిన ఎంట్రీ మాత్రం సినిమాకే హైలైట్‌గా నిలిచింది. భయంకరమైన లుక్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్, క్రూరమైన నటనతో సూర్య పోషించిన రోలెక్స్ క్యారెక్టర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. సినిమా పూర్తయిన తర్వాత కూడా రోలెక్స్ పాత్రపై చర్చ కొనసాగింది. ఈ పాత్రను ఆధారంగా చేసుకుని పూర్తి స్థాయి సినిమా రావాలని అప్పటి నుంచే అభిమానులు కోరుతున్నారు. లోకేష్ కనగరాజ్ క్రియేట్ చేసిన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో రోలెక్స్ పాత్రకు ఉన్న ప్రాధాన్యత కూడా ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచింది. తాజాగా సూర్య ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం 'రోలెక్స్' కథకు సంబంధించిన పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఇంతకాలం కేవలం ప్రచారంగా వినిపించిన 'రోలెక్స్' ప్రాజెక్ట్‌పై ఇప్పుడు మరోసారి భారీ చర్చ మొదలైంది. లోకేష్ పూర్తి స్థాయి స్క్రిప్ట్ సిద్ధం చేసి సూర్యకు వినిపించిన తర్వాతే ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందనే విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సూర్య కెరీర్‌లో 50వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌ను అభిమానులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అందులోనూ 'విక్రమ్'లో రోలెక్స్‌గా సూర్యకు వచ్చిన క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే.. అదే పాత్రతో పూర్తి సినిమా వస్తే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే సూర్య 50వ సినిమా 'రోలెక్స్'గానే ఉంటుందని ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. సూర్య స్వయంగా చెప్పిన వివరాల ప్రకారం లోకేష్ ఈ కథను సిద్ధం చేస్తున్నారన్న విషయం మాత్రం ప్రాజెక్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది.





## కృష్ణాష్టమి కానుకగా 'కృష్ణంభజే' ఫస్ట్ లుక్ విడుదల.. మార్కండేయుడిగా నటుడు బ్రహ్మాజీ!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో భక్తి, ఆధ్యాత్మిక భావాలతో తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం 'కృష్ణంభజే'. జయశ్రీ మీడియా సమర్పణలో కలాల్ శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు నాగరాజ్ కొట్టే దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక మరియు భక్తిరస అంశాల సమాహారంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినీ వర్గాల్లో, ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఈ సినిమా తొలి లుక్‌ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా విడుదల చేశారు. ఈ చిత్రంలో నటుడు బ్రహ్మాజీ అత్యంత ప్రాధాన్యత కలిగిన మార్కండేయ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన అచ్చమైన సంప్రదాయ ఆధ్యాత్మిక రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఒంటిపై కాషాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్ష మాలలు, నుదుటిపై విభూతి రేఖలు ధరించి, చేతిలో ఆయుధంతో ఆయన కనిపించిన తీరు భక్తికి, తపస్సుకు ప్రతీకలా నిలుస్తోంది. ఎప్పుడూ విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే బ్రహ్మాజీ, ఈ పౌరాణిక భక్తిరస చిత్రంలో పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో కథాబలంతో పాటు ఆకట్టుకునే ప్రత్యేక సన్నివేశాలకు పెద్దపీట వేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దర్శకుడు నాగరాజ్ కొట్టే అందించిన బలమైన కథ, కథనాలతో పాటు మాటల రచయితగా వ్యవహరిస్తున్న రచ్చ రవి సంభాషణలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమాలో ప్రదీప్ హీరోగా నటిస్తుండగా, వంగమయి పటేల్ కథానాయికగా అలరించనున్నారు. వీరితో పాటు మురళీ గౌడ్, రచ్చ రవి, అభయ్ బెతిగంటి, గౌతమ్ రాజు, దయానంద్ రెడ్డి, యాదమ్మ రాజు వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ బాధ్యతలను రాము సి.ఎం మరియు సూర్య మీసాల సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మంథెన త్రినాథ్, సత్య సొమేష్ అందిస్తున్న సంగీతం సినిమాలోని సన్నివేశాలకు ప్రాణం పోయనుందని సమాచారం. ఎడిటర్‌గా జి. రాకేష్ గౌడ్, కొరియోగ్రాఫర్లుగా ఏ.ఆర్. బాబు మరియు బాలకృష్ణ, ఫైట్ మాస్టర్‌గా రవితేజ పని చేస్తున్నారు. శ్రీరాం గుప్త సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్‌గా వివరెడ్డి, పీఆర్‌ఓగా అశోక్ దయ్యాల వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే టీజర్‌తో పాటు ఇతర ప్రచార చిత్రాలను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## హీరోయిన్ల వివాదంపై తాప్సీ షాకింగ్ కామెంట్స్..

### ప్రేక్షకులనే నిందిస్తూ మేకర్స్ తప్పించుకుంటున్నారా?

సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన రామ్ చరణ్ 'పెద్ది' , కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాల్లో మహిళా పాత్రలను ప్రెజెంట్ చేసిన తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. హీరోయిన్ల పాత్రలు, వారి లుక్, దుస్తులు, కెమెరా యాంగిల్స్ విషయంలో గ్లామర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే అభిప్రాయాలు నెటిజన్ల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్ తాప్సీ పన్ను చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన తాజా చిత్రం 'గాంధారి' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ.. సినిమా పరిశ్రమలో 'డిమాండ్ అండ్ సప్లై' విధానం, సోషల్ మీడియా విమర్శలు, ప్రేక్షకుల అభిరుచులపై కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమాల్లో హీరోయిన్లను గ్లామర్‌గా చూపించడంపై సోషల్ మీడియాలో వచ్చే విమర్శల గురించి తాప్సీని ప్రశ్నించగా.. డిజిటల్ ప్రపంచానికి, గ్రౌండ్ లెవల్‌లో ఉన్న ప్రేక్షకుల అభిప్రాయాలకు చాలా తేడా ఉంటుందని ఆమె చెప్పింది. ముఖ్యంగా మాస్ సినిమాల విషయంలో సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు సినిమాలపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని తాప్సీ అభిప్రాయపడింది. నెట్‌లో ఎంత చర్చ జరిగినా.. అదే గ్లామర్ ఫొటోలను జూమ్ చేసి, వివిధ యాంగిల్స్‌లో వీడియోలు తయారు చేసి వైరల్ చేసే వాళ్లు కూడా సోషల్ మీడియాలోనే ఉన్నారని ఆమె పేర్కొంది. అంటే ఒకవైపు అదే కంటెంట్‌ను విమర్శిస్తూ.. మరోవైపు దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను వైరల్ చేయడం కూడా జరుగుతోందని తాప్సీ చెప్పుకొచ్చింది. దీనిని బట్టి అలాంటి కంటెంట్‌కు సోషల్ మీడియాలో కొంత మేర ఆదరణ ఉందనే విషయాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని ఆమె అభిప్రాయపడింది. సినిమా పరిశ్రమలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయన్న దానిపై తాప్సీ తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఇండస్ట్రీలో కూడా డిమాండ్ అండ్ సప్లై సూత్రమే పనిచేస్తుందని ఆమె చెప్పింది. ప్రేక్షకులు ఇలాంటి కంటెంట్‌ను కోరుకుంటున్నారని, దాని ద్వారా సినిమాలకు డబ్బులు వస్తాయని నిర్మాతలు, దర్శకులు భావించినప్పుడు అదే తరహా సినిమాలు, సన్నివేశాలు తెరకెక్కుతాయని తాప్సీ పేర్కొంది. అలా క్రమంగా సినిమా కథ, కళ, నటన వంటి అంశాలు వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడింది. కరోనా మహమ్మారికి ముందు సినీ పరిశ్రమ మంచి మార్పు దిశగా పయనించిందని తాప్సీ చెప్పింది. అయితే ప్రస్తుతం మళ్లీ కొన్ని పాత పద్ధతులు తిరిగి వస్తున్నాయని ఆమె అభిప్రాయపడింది. సినిమా ఆశించిన స్థాయిలో లేకపోతే దానికి ప్రేక్షకుల అభిరుచులను కారణంగా చూపుతూ మేకర్స్ తప్పించుకునే పరిస్థితి ఉందని తాప్సీ వ్యాఖ్యానించింది. నటీనటులు పరిశ్రమలో మార్పు కోసం ఎంత ప్రయత్నించినా.. ప్రేక్షకుల నుంచి మద్దతు లేకపోతే ఆ పోరాటంలో విజయం సాధించడం కష్టమని ఆమె చెప్పుకొచ్చింది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,